తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి : 02 సంచిక 342 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి గురువారం 29-5-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## పంటలకు మద్దతు పెంచిన కేంద్రం

న్యూఢిల్లీ, మే 28: కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర ని పెంచుతూ ఆమోదం



తెలిపింది. పెంచిన రేట్లు 2025-26 మార్కెటింగ్ సీజన్‌కు వర్తిస్తాయని కేంద్రం ప్రకటించింది. దేశ సగటు ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రెట్లు ఎంఎస్‌పీని నిర్ణయిం చారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులకు న్యాయపరమైన పరిహారం పొందేలా చూసేందుకు ప్రభుత్వం ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీని పెంచడం జరిగిందని కేబినెట్ పేర్కొంది. అన్ని పంటలలో వలిసెలకు ఎక్కువ ఎంఎస్‌పీని పెంచారు. క్వింటాలుకు రూ. 820 కనీస మద్దతు ధర పెంచుతున్నట్లు ప్రకటించారు.

# ఒకే మాటపై ఉందాం!

## పథకాల అమలు, ఆర్థిక పరిస్థితులపై ఒకే నిర్ణయంతో ముందుకెళదాం

- మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి.. తన నివాసంలో విందు
- పీసీసీ, మంత్రివర్గ విస్తరణ, కవిత తదితర అంశాలపై చర్చ - రేపు ఢిల్లీకి సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్



**హైదరాబాద్, మే 28:** రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే కొత్త పథకాలు, తీసుకునే నిర్ణయాలతోపాటు ప్రస్తుత పథకాల అమలు విషయంలో ఒకే మాట, అభిప్రాయంపై ఉందామని మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం బుధవారం రాత్రి మంత్రులకు జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విందు ఇచ్చారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. విందులో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కూడా పాల్గొన్నారు. పలు కారణాలతో మంత్రి సీతక్క హాజరుకాలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన గత ఏడాదిన్నర కాలంలో.. మంత్రులకు సీఎం విందు ఇవ్వడం ఇదే మొదటిసారి. ఈ భేటీలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం కూర్పుపై ప్రధానంగా చర్చించినట్టు తెలిసింది. గురు, శుక్రవారాల్లో మంత్రులు జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో కూడా పలు సూచనలు చేసినట్టు సమాచారం. కొత్త పథకాల రూపకల్పన, ప్రస్తుత పథకాలు, జూన్ 2న ప్రారంభించబోయే రాజీవ్ యువ వికాసం పథకంపైనా సీఎం, మంత్రులు లోతుగా చర్చించారు. పథకాల అమలు, ఖర్చు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల విషయంలో అంతా ఒకేతాటిపై ఉంటూ, ఐకమత్యంగా ముందుకెళ్లాలని సీఎం రేవంత్ పేర్కొన్నట్టు సమాచారం. అదే సమయంలో మంత్రులు తమ శాఖలపై మరింత పట్టు సాధించాలని సూచించినట్టు తెలిసింది. విందు భేటీలో భాగంగా రాష్ట్ర రాజకీయాలపైనా మంత్రులతో సీఎం రేవంత్ చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పరిస్థితి, బీఆర్ఎస్, బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ముఖ్యంగా బీఆర్ఎసలో పరిణామాలపై పలువురు మంత్రులు మాట్లాడినట్టు సమాచారం. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ బహిర్గతమవడం, అందులోని అంశాలు, అమెరికా నుంచి వచ్చిన తరువాత కవిత చేసిన 'దేవుడు, దయ్యాల' వ్యాఖ్యలపై సీఎం, మంత్రులు చర్చించినట్టు తెలిసింది.

### రేపు ఢిల్లీకి సీఎం రేవంత్

పీసీసీ కార్యవర్గం, మంత్రి వర్గ విస్తరణపై పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో మాట్లాడేందుకు సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ శుక్రవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ భేటీ అనంతరం పీసీసీ, మంత్రివర్గ కూర్పుపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని విందులో మంత్రులతో సీఎం పేర్కొన్నట్టు తెలిసింది. స్పష్టత వస్తే జూన్ మొదటివారంలో ఎప్పుడైనా.. ప్రకటిస్తారని తెలిపినట్టు సమాచారం. ఇక విందులో పాల్గొన్న మీనాక్షి నటరాజన్ కూడా పీసీసీ, మంత్రివర్గ కూర్పుపై పలు సూచనలు చేసినట్టు తెలిసింది. మంత్రులకు సీఎం ఇచ్చిన విందు రాత్రి 7.30గంటల నుంచి 12గంటల వరకు కొనసాగింది. అంతా ఒకేచోట, చాలా కాలం తరువాత కలవడంతో అన్ని అంశాలపై మాట్లాడుకున్నట్టు తెలిసింది. ఈ విందులో ఉన్న మంత్రులంతా ఫోన్లను స్విచాఫ్ చేసుకున్నారు. రాత్రి 12.20 గంటలకు ఓ మంత్రికి ఫోన్ చేసినా స్విచాఫ్ రావడం గమనార్హం.

## 3 రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు

హైదరాబాద్ : దేశ ప్రజలకు షాక్ ఇచ్చేలా వర్షాకాలం ఊహించని విధంగా ముందుగానే వచ్చేసింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇప్పటికే నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. నేటి నుంచి రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈదురు గాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా అన్ని జిల్లాల్లో సాధారణం నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రేపు ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.



## చరిత్ర తెలియని నాయకన్.. మండిపడిన సీఎం

బెంగళూరు: ప్రముఖ నటుడు, రాజకీయనేత కమల్‌హాసన్ కన్నడ భాషపై ఇటీవల చేసిన వ్యాఖ్యలను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఖండించారు. కన్నడ భాషకు సుదీర్ఘమైన చరిత్ర ఉందని, కమల్‌హాసన్‌కు చరిత్ర గురించి తెలియదని అన్నారు. కమల్‌హాసన్ ఇటీవల చెన్నైలో జరిగిన 'థగ్ లైఫ్' చిత్రం ఆడియో విడుదల కార్యక్రమంలో మాట్లాడారు. కన్నడ భాష కూడా తమిళం నుంచే పుట్టిందని ఈ సందర్భంగా అన్నారు. ఆయన వ్యాఖ్యలు కన్నడ నాట దుమారం రేపాయి. దీనిపై సిద్ధరామయ్యను మీడియా బుధవారంనాడు ప్రశ్నించడంతో.. కన్నడ భాషకు సుసంపన్నమైన, పురాతన చరిత్ర ఉందన్నారు. 'పాపం.. కమల్‌కు ఆ విషయం తెలీదనుకుంటా' అంటూ చురకలు వేశారు. కమల్ వ్యాఖ్యలపై పలు కన్నడ సంస్థలు నిరసనలకు దిగాయి. బెళగవి, మైసూరు, హుబ్బళ్లి, బెంగళూరులో నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. కన్నడ భాషకు వేలాది సంవత్సరాల చరిత్ర ఉందని నిరసనకారులు పేర్కొంటూ కమల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## హమాస్ గాజా చీఫ్ హతం

### మహ్మద్ సిన్వర్‌ను మా ఆర్మీ మట్టుబెట్టింది: ఇజ్రాయెల్



**టెల్ అవీవ్, మే 28:** హమాస్ గాజా చీఫ్ మహ్మద్ సిన్వర్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. మే 14న ఇజ్రాయెల్ బలగాలు గాజాలో జరిపిన వైమానిక దాడుల్లో సిన్వర్ మృతి చెందాడని కథనాలు వెలువడ్డాయి. ఖాన్ యూనిసలోని యూరోపియన్ ఆస్పత్రి కింది భాగంలో కమాండ్ సెంటర్‌లో ఉండగా సిన్వర్‌ను డ్రోన్ దాడితో హతమార్చినట్లు ఇజ్రాయెల్ బలగాలు తెలిపాయి. దీనికి సంబంధించి ఓ వీడియోను విడుదల చేశాయి. ఆస్పత్రి కింది భాగంలో సొరంగం ఉన్నట్లు వీడియోలో చూపారు. గతంలో ఇస్మాయిల్ హన్యా, మహ్మద్ డెయిఫ్, యాహ్యా సిన్వర్‌ను హతమార్చినట్లే తాజాగా మహ్మద్ సిన్వర్‌ను మట్టుబెట్టినట్లు నెతన్యాహు పార్లమెంట్‌లో ప్రకటించారు. 2023 దాడులకు సూత్రధారిగా భావించిన యాహ్యా సిన్వర్‌ను ఇజ్రాయెల్ గత ఏడాది హతమార్చింది. ఇప్పుడు ఆయన సోదరుడు మహ్మద్ సిన్వర్ కూడా మృతి చెందడంతో హమాసకు గాజాలో వెన్ను విరిగినట్లైంది.

**యెమన్‌లోని సనా విమానాశ్రయంపై ఇజ్రాయెల్ దాడి**

యెమన్‌లోని సనా విమానాశ్రయంపై తమ యుద్ధ విమానాలు దాడి చేశాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ బుధవారం వెల్లడించారు. యెమన్‌కు చెందిన హౌతీలు మంగళవారం తమ దేశంపైకి రెండు క్షిపణులను ప్రయోగించడంతో తాము ప్రతిస్పందించామని చెప్పారు. అక్కడ మిగిలి ఉన్న చివరి విమానాన్ని కూడా ధ్వంసం చేశామన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌కు ఏం చెబుదాం?

## హరీశ్‌రావుతో కేసీఆర్ మంతనాలు.. ఫామ్‌హౌస్‌లో 4గంటలపాటు సుదీర్ఘ చర్చ




**హైదరాబాద్, మే 28:** కాళేశ్వరం కమిషన్ ముందు జూన్ 5న విచారణకు హాజరు కావాలని నిర్ణయించుకున్న మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. అందుకు సంబంధించి తగిన సమాచారాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ మేరకు బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావును ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌసకు పిలిపించుకున్నారు. కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులు సహా పలు అంశాలపై ఉదయం 11.30 గంటల నుంచి సాయంత్రం 3.30 వరకు ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. భేటీలో ఈ ఇరువురితోపాటు మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కూడా ఉన్నారు. కాళేశ్వరం నిర్మాణం నుంచి మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలకు డ్యామేజీ అయ్యేవరకు జరిగిన పరిణామాలపై వారు మూడున్నర గంటలపాటు సమాలోచన చేసినట్లు తెలిసింది. ఎన్‌డీఎసఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఏం సూచించింది, బ్యారేజి కుంగడంపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తివివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా.. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిసింది. కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏంటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా వారిద్దరూ చర్చించినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నిర్మించిన ప్రాజెక్టులు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నవాటికి సంబంధించిన సమాచారంపై కూడా కేసీఆర్, హరీశ్ మాట్లాడుకున్నట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు పునాది పడిన నాటినుంచి పూర్తయ్యేవరకు అన్ని వివరాలను హరీశ్‌తో భేటీలో కేసీఆర్ ప్రస్తావించినట్లు తెలిసింది. ప్రాజెక్టుకు సంబంధించిన ఫైళ్లపై ఏయే సందర్భంలో సంతకాలు పెట్టాల్సి వచ్చిందో.. ఆయా ఫైళ్ల వివరాలను సైతం కేసీఆర్ తెప్పించుకున్నట్లు తెలిసింది. కాగా, కమిషన్ ఎదుట సమాధానాలు చెప్పే క్రమంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంతోపాటు కమిషన్‌ను సైతం ఇరుకునపెట్టే విధంగా పలు అంశాలను కేసీఆర్ ప్రస్తావించనున్నట్లు సమాచారం. అందుకే పూర్తిస్థాయిలో కాళేశ్వరం ప్రాజెక్టు లెక్కలు, వివరాలపై అధ్యయనం చేసేందుకే హరీశ్‌తో భేటీ జరిగినట్లు తెలిసింది. హరీశ్‌రావు సైతం జూన్ 9న విచారణకు హాజరవుతున్నందున.. ఎవరెవరు ఏయే అంశాలు ప్రస్తావించాలో ఒక అంచనాకు వచ్చినట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీ విధివిధానాలను తన లేఖతో ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత అంశంపైనా కేసీఆర్, హరీశ్ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. కవిత విషయంలో స్పందించవద్దని కేసీఆర్ ఇప్పటికే కేటీఆర్‌కు సూచనలు చేశారు. ప్రస్తుతం కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నందున కవిత అంశంలో పార్టీ నేతలు స్పందించకుండా చూసుకోవాలని హరీశ్‌కు, ప్రశాంత్‌రెడ్డికి కేసీఆర్ చెప్పినట్లు సమాచారం. కవిత ఎపిసోడ్, తాజా పరిణామాలపైనా ఈ ఇద్దరు నేతలతో కేసీఆర్ ఆరా తీసినట్లు తెలిసింది. ఇక జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంపై దృష్టి పెట్టాలని సూచించినట్లు సమాచారం.

### పార్టీకి మైలేజీ కోసమేనా?

ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పటికిప్పుడు పార్టీలో ఉత్సాహం నింపాలంటే కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవడమే తక్షణ కర్తవ్యంగా కేసీఆర్ భావించినట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టించడమే నేరమా? అనే కోణంలో కార్యకర్తలు, ప్రజలను రగిలించేలా పావులు కదుపుతున్నట్లు సమాచారం.

## మరోసారి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

కడప, మే 28: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. టీడీపీ నాయకులంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 30 ఏళ్ల నుంచి టీడీపీ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉన్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతు న్నారు. ప్రతి రెండేళ్లకోసారి టీడీపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా మహానాడులో చంద్రబాబును మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీ నాయకులు ఎన్నుకున్నారు. మహానాడు రెండవ రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతలంతా మద్దతు తెలిపారు. దీంతో చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు. చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టాక.. కడపతో కలుపుకుని ఇప్పటి వరకు 25 మహానాడులు నిర్వహించారు. కరోనా నేపథ్యంలో రెండేళ్లు జూమ్ ద్వారా మహానాడు నిర్వహించారు. ఇకపోతే ప్రతీ రెండేళ్లకోసారి పార్టీ అధినేత ఎన్నిక ప్రక్రియ ఉంటుంది. చంద్రబాబును 12వ సారి టీడీపీ అధినేతగా మహానాడు ఎన్నుకుంది. జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణం చేయించారు.

# ముహూర్తం ఫిక్స్

## మూడురోజులు యాగం మూడవరోజు ప్రతిష్ట



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో పురాతన ఆలయాలను పునరుద్ధరణ కొరకు వేసిన బొంతపల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఎల్లమ్మ, శ్రీ పోచమ్మ, శ్రీ చిత్తారమ్మ, గ్రామ దేవతల ఆలయాలను పునర్నిర్మానించడం జరిగింది. ఈ ఆలయాలు మహిమగల గ్రామ దేవతలు పూజించడం గ్రామ సంప్రదాయంగా ప్రతి ఆషాడ మాసంలో బోనాల పండుగ సంప్రదాయాల పద్ధతుల్లో అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అత్యంత వేగంగా పునర్నిర్మాణ పనులను గ్రామ దేవాలయాల కమిటీ యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ఆరు నెలల్లో మూడు ఆలయాలతో పాటు నాగదేవతల ప్రతిష్ట కూడా ఈనెల 31 నుండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,సురభి నాగేందర్ గౌడ్, సర్ది విజయభాస్కర్ రెడ్డి,పొన్నబోఇన లక్ష్మీనారాయణ గ్రామ దేవాలయాల కమిటీ అధ్యక్షుడు కావలి శంకర్, ఉపాధ్యక్షులు గారెల మల్లేష్ ,అశోక్ గౌడ్, కమ్మరి రాజు, విష్ణువర్ధన్ ,చాకలి రాములు ఈరోజు ఉదయం 10 గంటలకు విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను విడుదల చేయడం జరిగింది 31 వ తారీకు గణపతి హోమం తో మొదలుకొని 02/06/2025 సోమవారం జేష్ఠ శుద్ధ సప్తమి ఉదయం 8 గంటల ఆరు నిమిషాలకు విగ్రహ ప్రతిష్ట ఆలయ శిఖర ప్రతిష్ట బలిపూర్ణహృతి అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ మరియు అన్నదాన కార్యక్రమాలు ఉన్నట్టుగా దేవాలయ కమిటీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొంతపల్లి గ్రామ దేవాలయ కమిటీ తోపాటు గ్రామ పెద్దలు సుంకర శంకర్, హరికృష్ణ, చక్రపాణి, పొన్నబోయిన వేణు, ఉప్పరి శేఖర్ ఉప్పరి ఎల్లం తదితరులు పాల్గొన్నారు

# గుర్తుకొస్తున్నాయి..

## అన్న వెన్న లాంటి మనసు ను మరచి పోలేము

## నటసార్వ భౌముడు అన్న ఎన్టీఆర్ తో షాద్ నగర్ జర్నలిస్టుల రైలు ప్రయాణం

ఆయన ఎదుట నిలుచుండా లాంటే పెద్ద పెద్ద రాజకీయ నాయకుల,సినీ దిగ్గజాల, ఆఖరికి ఆయన కుటుంబ సభ్యుల గుండెలు కూడా వేగంగా కొట్టు కుంటాయి.ఇక ఆయన ముందు కూర్చుని కళ్లలోకి చూస్తూ ముచ్చట్లు పెట్టడానికి ఎవరైనా సాహసిస్తారా? ఆయన చూపులు అంత తీక్షణంగా ఉంటాయి,ఇక ఆయన మాటలు సింహగర్జన లా ఉంటుంది.అయితే ఆయన చూపుల్లో చల్లదనం, మాటల్లో మృదుత్వం, చతురత ఉంటుందని ఆయన తో సన్నిహితంగా ఉండి మాట్లాడిన మా ఇద్దరు షాద్ నగర్ జర్నలిస్టుల (నలవోలు శేఖర్ రెడ్డి (ఉదయం), ఆమనగంటి శివ కుమార్ (ఆంధ్ర పత్రిక) కు అవగతం అయ్యింది. ఆయన ఎవరో కాదు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, రాజకీయ దురంధర,క్రమశిక్షణకు నిబద్ధతకు,నిజాయితీకి మరో పేరు అయిన పద్మశ్రీ నందమూరి తారక రామారావు గారు.ఆయన ను అభిమానులు అందరూ "అన్నగారూ" అని పిలుచు కుంటారు.అన్న గారి 102 వజయంతి సందర్భంగా మా జ్ఞాపకాలు గుర్తుకొస్తూ న్నాయి.ఈ సందర్భంగా వారికి మా నివాళులు అర్పి స్తూ మా జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నాము.. అంటూ అన్నగారి జయంతి కోసం నివాళిగా కూర్చున్న అక్షరమాల ఇది.. ఆ దిగ్గజ జర్నలిస్టుల మాటల్లోనే..

**ఇక విషయానికి వస్తే..**

ఆ రోజు ఉదయం శ్రీ ఎన్.టి. రామారావు గారు హైదరాబాద్ నాచారం లోని స్టూడియోలో విశ్వామిత్ర షూటింగ్ కోసం హిందూపురం నుండి రైలు లో బయలుదేరారు.ఈ విషయం తెలిసి వేలాది మంది అభిమానులు మార్గ మద్యం లోని షాద్ నగర్ రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. స్థానిక తెలుగుదేశం నాయకులు మఠం శశిధర్ ఇచ్చిన సమాచారం మేరకు ఉదయం దిన పత్రిక లో జర్నలిస్టు గా ఉన్న నేను,ఆంధ్ర పత్రిక లో జర్నలిస్టు గా ఉన్న ఆమన గంటి శివ కుమార్, ఇద్దరం రైల్వే స్టేషన్ కు చేరుకుని జన సమూహాన్ని దాటి ఎలాగోలాఎన్.టి.రామారావు గారు ఉన్న రైల్వే బోగి లోకి దూరి ఆయన కు నమస్కారం చేసి మా గురించి పరిచయం చేసుకున్నాము.అయన అభిమానుల కు అభివాదం చేసి అత్యవసరమై వాష్ రూమ్ లోకి వెళ్ళారు. అంతలో రైలు కదలడం తో మేము ఇద్దరం అక్కడే ఉన్న పార్టీ నాయకులు శ్రీ చంద్ర బాబు నాయుడు గారు, రావుల చంద్రశేఖరరెడ్డి, దయాకర్ రెడ్డి తదితరుల కు చెప్పి నిరాశ తో రైలు దిగి ఇంటి దారి పట్టాము.అంత లో రైలు కీచుమంటూ పెద్ద శబ్దం తో ఆగు చుండడం చూసి అందరూ ఆశ్చర్య పోయారు.మేము కూడా ఆశ్చర్యం నుండి తేరుకుని వెనక్కి చూడగా చంద్ర బాబు తో ఉన్న నాయకులు మా వైపు చూస్తూ జర్నలిస్ట్ బ్రదర్స్ . .రండి... రండి..అన్న గారు రమ్మంటున్నారు అంటూ పెద్ద గా పిలవడం తో మేమిద్దరం వేగంగా పరుగెత్తి నెమ్మదిగా వెళ్తున్న రైలు లోకి ఎక్కడానికి ప్రయత్నించగా చంద్ర బాబు సూచనల మేరకు నాయకులు చేతులు అందించి సహకరించారు. ఇంతలో మళ్లీ రైలు కదిలిందిమేము మళ్లీ వచ్చిన సంగతి నాయకులు ఎన్.టి. రామారావు గారికి చెప్పగా..అన్న గారు మమ్ములను తన వద్ద కు రమ్మని చెప్పారు.అది రామా రావు గారికి ప్రత్యేకంగా కేటాయించిన రెండు సీట్ల చిన్న లగ్జరీ క్యాబిన్.మేము అక్కడి కి వెళ్ళగా అన్నగారు రండి బ్రదర్ రండి.. అంటూ ఎదురు గా ఉన్న సీటు ను చూపిస్తూ ఆప్యాయంగా పిలిచారు. మేము తేరుకొనే లోపే అన్న గారు చంద్ర బాబు గారి వైపు చూస్తూ "జర్నలిస్ట్ బ్రదర్స్" కు ఏమైనా అంటూ పురమాయించారు.చంద్ర బాబు నాయుడు గారు వెంటనే స్నాక్స్ కూల్ డ్రింక్స్ ఏర్పాటు చేశారు.ఇదంతా కలా నిజమా అనుకుంటూ ఉండగా ..రామారావు మమ్ములను సున్నితంగా



తట్టి రిలాక్స్ గా ఉండండి అంటూ ఉత్సాహ పరిచారు.చెప్పండి బ్రదర్స్ ఏంటీ విషయాలు అంటూ ఆయనే మమ్ములను మాటల్లోకి దించారు.మీరు ఏ ఏ పత్రిక లలో పని చేస్తున్నారు, డబ్బులు ఎమైనా ఇస్తారా అని వాకబు చేశారు.మీరు మాతో పాటు హైదరాబాద్ వస్తున్నారు కదా అని రామారావు గారు అడగ్గా మేము టిక్కెట్లు తీసుకోలేదు అన్న గారూ అనడం తో మిమ్మల్ని టికెట్లు ఎవరు అడుగుతారు అంటూ పెద్దగా నవ్వుతూ వాతావరణం ను తేలిక చేశారు. దీంతో అన్న గారూ..ఇప్పుడు మిమ్మల్ని ఇంటర్వ్యూ చేయవచ్చునాఅని మేము అడగ్గా మీ పని అదేగా..అంటూ ఉత్సాహ పరిచారు. నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా తన లక్ష్యాన్ని,దేశ భవిష్యత్తు గురించి తన ఆందోళనను రామారావు వివరించారు. విశ్వా మిత్ర సినిమా షూటింగ్ కోసం వెళ్తున్నారు కదా! మీ మేనక గురించి కూడా చెప్పండి అన్న గారూ అని మేము అడగ్గా అన్నగారు కన్ను గీటుతూ ఇప్పుడు అది అవసరమా బ్రదర్స్ అంటూ మమ్ములను సున్నితంగా చరిచి "విశ్వా మిత్ర" సినిమా షూటింగ్ విశేషాలు కూడా పంచుకున్నారు. మేము ఐటం కవర్ చేయాలి వెళ్తాము అన్నగారూ అని చెప్పి వెళ్లు చుండగా మళ్లీ రండి అంటూ ఆనందంగా సాగ నంపిన అన్న గారి వెన్న లాంటి మనసు ను మరచి పోలేము..

# ఉద్యమాల స్ఫూర్తి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి - ఎస్సీ ఉపవర్గీకరణలో మంద కృష్ణ కీలక పాత్ర



ఉద్యమాలకు స్ఫూర్తి ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ సీనియర్ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వం ద్వారా పద్మశ్రీ అవార్డును అందుకోవడం గర్వకారణమని శ్రీ వర్ధన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం సందర్భంగా తెలంగాణ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారనీ ఇది దళిత జాతికి కూడా గొప్ప వరం లాంటిది అన్నారు. సామాజిక కార్యకర్త, రాజకీయ నాయకుడైన మందకృష్ణ మాదిగ తన అవిశ్రాంత పోరాటంతో ఎస్సీ ఉపవర్గీకరణను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆమోదించడంలో కీలకపాత్ర పోషించారని అతను ఉద్యమ స్ఫూర్తి అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం అసలు సిసలైన నాయకుడికి పద్మశ్రీ తో గౌరవించిందని ఈ సందర్భంగా అభినందించారు.

## తెలుగు వెలుగు, తెలుగు జాతికి స్ఫూర్తి ఎన్టీఆర్: ఎంఎస్ఎన్ రెడ్డి



**తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**
తెలుగు వెలుగు, తెలుగుజాతికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని,యుగ పురుషుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పెదపూడి ఇంచార్జ్ ఎంపీడీవో ఎమ్ సత్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని పెదపూడి ఎంపీడీవో కార్యాలయంలో పలువురు అధికారులు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి శ్రీనివాసరావు, మండల ఇంజనీరింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, బెనర్జీ,బొడ్డు రామకృష్ణ, ఏపీవో సత్యనారాయణ, పంచాయతీ ఈవో లక్ష్మమ్మ (దోమాడ) తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించిన మనోజ్ రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**
విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి నివాళులు అర్పించారు.కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న మనోజ్ రెడ్డి నియోజకవర్గ టిడిపి శ్రేణులతో కలిసి బుధవారం ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ టిడిపి నేతలు కర్రి వెంకటరామారెడ్డి, సత్తి దేవదాన రెడ్డి, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి,జుత్తుక కృష్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహానాడులో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులుకు ప్రాధాన్యత



షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న తెలుగుదేశం మహానాడు కార్యక్రమంలో ప్రధాన్యత లభించింది. తెలుగుదేశం అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు మంత్రి లోకేష్ బాబు ఇరువురి మధ్య ఆయనకు స్థానాన్ని కేటాయించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నుండి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలుకు అత్యధిక ప్రాధాన్యతను అధిష్టానం కల్పించడం విశేషం. పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోవైపు నారా లోకేష్ బాబు ఇరువురు మధ్య కూర్చోవడంతో అనేక చలోక్తులతో ఆనందాల మధ్య సాగిన మహానాడులో తెలంగాణ నుండి హాజరైన మాజీ ఎమ్మెల్యే బక్కని రాజకీయంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**తెలుగు వెలుగు (ఏర్గట్ల, మండలం):** నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం బట్టా పూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలే శ్రీనివాస్, షేక్ కరీం లబ్ది దారులతో కలిసి బుధవారం భూమి పూజ నిర్వహించి, ముగ్గు పోసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా ప్రతి ఒక్కరు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్, గంగాధర్,తదితరులు, పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘము నూతన భవనాన్ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూర్ మండలం ఇనుల్ నర్వ గ్రామంలో ముదిరాజ్ సంఘము నూతన భవనాన్ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హరినాద్ రెడ్డి, ఆగిర్ రవి కుమార్ గుప్తా, ఆగిర్ శేఖర్ గుప్తా, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతికక్షం ప్రజల పక్షం
గురువారం 29-5-2025



# చరిత్రను తిరగ రాసిన మహనీయుడు ఎన్టీఆర్

**మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి - షాద్ నగర్ లో ఘనంగా ఎన్టీఆర్ 19వ జయంతి వేడుకలు**

**మహానాడుకు తరలి వెళ్లిన షాద్ నగర్ తెలుగు తమ్ముళ్లు**



రామరాజ్యం వంటి పాలన.. సంస్కర్తాలను పోలిన నిర్ణయాలు.. మానవత్వంతో కూడిన రాజకీయాలతో చరిత్రలోనే కాదు, ప్రజల గుండెల్లో కూడా శాశ్వత స్థానం సంపాదించుకున్న విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అని షాద్ నగర్ తెలుగుదేశం సీనియర్ నేత మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి కొనియాడారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలో నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ధీరుడు పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రజా నాయకుడనీ ఆయన జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకం అని ఈ నేల ఉన్నంతకాలం.. ఎన్టీఆర్ ఖ్యాతి శాశ్వతం.. అని వివరించారు. మీ కీర్తి అజరామరం.. తారక రాముడా.. అందుకు యావత్ తెలుగు ప్రజల తరఫున శతకోటి వందనాలు.. జై తెలుగుదేశం జై చంద్రబాబు జోహార్ ఎన్టీఆర్ అంటూ ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్ కుమార్ గౌడ్. పట్టణ అధ్యక్షుడు ఆనంద్ కుమార్ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ తెలుగు యువత ఎం రమేష్. అనంతయ్య శివకుమార్ కృష్ణయ్య కుడుములు యాదయ్య కే శ్రీనివాస్ వేముల ఆంజనేయులు మద్దూరు చెన్నయ్య గణేష్ గౌడ్ నర్సింలు రామచంద్రయ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ పేరు పక్కన పద్మశ్రీ తీసికొచ్చిన మహనీయుడు

**పల్లెల్లోనే పలకరింపుకి నోచుకోని కులాన్ని.. రాష్ట్రపతి భవన్ లో బలంగా పలికించిన ఘనుడు**

**పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవనీయులు మంద కృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలుకుదాం**

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ**

ఫరక్ నగర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ హాజరై మాట్లాడుతూ . గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ గారు కులం పేరు చెప్పుకోవడానికే బయపడే స్థాయి నుంచి, మాదిగ పేరు పక్కన పద్మశ్రీ తీసికొచ్చి పెట్టాడు. పల్లెల్లోనే పలకరింపుకి నోచుకోని కులాన్ని, రాష్ట్రపతి భవన్ లో బలంగా పలికించాడు జాగృతం లేని జాతి గురించి జాతీయ మీడియా మాట్లాడేలా చేశాడు. రిజర్వేషన్ ఫలాలతో పాటు, ఆత్మగౌరవ బావాల బావుటా కూడా ఎగురవేశాడు ఏం కిక్కిచ్చావ్ అన్నా జాతి ఖ్యాతిని విశ్వానికి పరిచయం చేశారు. అన్న మన కోసం నడిచాడు. అన్న కోసం మనం నడుద్దాం. ఛలో వరంగల్ మే 31 నమన జాతి ఆత్మగౌరవ పతకాన్ని రాష్ట్రపతి భవన్ లో నిలబెట్టి పద్మశ్రీ పురస్కారంతో గౌరవంగా తిరిగి వస్తున్న మన జాతి అధినేత గౌ.శ్రీ మంద కృష్ణ మాదిగ గారికి ఘన స్వాగతం పలుకుదాం డప్పులతో స్వాగతం పలుకుదాం పువ్వులతో స్వాగతం పలుకుదాం వేల గొంతులతో స్వాగతం పలుకుదాంవేల నినాదాలతో స్వాగతం పలుకుదాం మన గుండెల్లో దాగి ఉన్న అభిమానాన్ని హారతులుగా మలచి స్వాగతం పలుకుదాంరండి తరలిరండి వరంగల్ రైల్వే స్టేషన్ కు కదలిరండి మే 31 న కాకతీయ కోట ఓరుగల్లు ఒడిలో మాదిగల మాటలతో మాదిగల పాటలతో డప్పుల దరువులతో ఆడుదాం పాడుదాం అన్నకు ఘనంగా స్వాగతం చెప్పుదాంహాలో మాదిగ అన్న ఛలో ఓరుగల్లు హాలో మహాజన అన్న ఛలో వరంగల్ రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాంఈ కార్యక్రమంలో నాగభూషణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు, అన్నెగల్ల ఆనంద్ మాదిగ కొందుర్గు మండల అధ్యక్షులు,



చేన్నగల శ్రవణ్ కుమార్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కళ్ళేపల్లి బాలరాజ్ మాదిగ ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు, నాగార్కుంట మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు, బొబ్బిలి పాండు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఎర్రోళ్ల సురేష్ మాదిగ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్, తాలూకా నాయకులు, చేదురువల్లి లింగం మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు, శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జెండా మోసే వాడే జెండా ఎగురవేయాలి

## బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్



జిల్లేడు చౌదర్ గూడ మండలంలోని పీర్జాపూర్ గ్రామంలో బీసీ సేన మహిళా కమిటీ ఏర్పాటుబీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహిళ గ్రామ కమిటీల ఎన్నిక అధ్యక్షురాలుగా తుమ్మ కింది సుకన్య కు నియామక పత్రాన్ని అందజేసిన జయ శ్రీకాంత్జెండా మోసే వారే జెండాలను ఎగురవేయాలని బిసిసేన చౌదరిగుడా మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ తెలిపారు. బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడా మండలంలోని పీర్జాపూర్ గ్రామంలో కమిటీలు వేయడం జరిగింది. ఉపాధ్యక్షురాలు గుండుకాడి లక్ష్మీదేవి ప్రధాన కార్యదర్శి ముటుపూరు మమత సహాయ కార్యదర్శి నల్ల గంటి మంగమ్మ కోశాధికారిగా ముటుపూరు బాలమణి నాసాని లక్ష్మి లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ప్యాట జయ శ్రీకాంత్. మాట్లాడుతూ ప్రతి గ్రామ గ్రామాన మహిళలందరూ చైతన్యం కావాలని గ్రామాలలో 40 నుండి 60 శాతం మన బీసీలే ఉన్నారు. కానీ మన బీసీలకు సరైన న్యాయం జరగట్లేదు కాబట్టి మహిళలందరూ ఏకమై మన హక్కుల కోసం పోరాడాలని బర్కకృష్ణ న్న పిలుపు మేరకు గ్రామ కమిటీలు వేయడం జరుగుతుంది కనుక మనమందరం ఏకమై ముందుకు వచ్చి హక్కుల కోసం పోరాడాలనినా వంతు ప్రయత్నంగా ప్రతిరోజు గ్రామాలు తిరుగుతూ కమిటీలు వేస్తూనా వంతు బాధ్యతగా మన హక్కుల కోసం కలిసి పోరాడుదాం అని మన మహిళలందరి తరపున నేను మీ వెంటే ఉండి మీరు పిలిస్తే పలుకుతా అని మాట ఇస్తున్నాను మనకు రావాల్సిన వాటా సాధించుకోవాలన్నా ఆడ మగ అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు ధైర్యంగా ముందుకు రావాలని పోరాడాలనిఅప్పుడే సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షురాలు బాసవరలక్ష్మి కార్యదర్శులు చెన్న బాల్ రాజు ప్యాటశ్రీకాంత్ మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు..

# గ్రామాల్లో ఇందిరమ్మ రాజ్యం..

## షాద్ నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి బాలరాజ్ గౌడ్

మధురాపురంలో ఘనంగా ఇందిరమ్మ నిర్మాణానికి శంకుస్థాపన, పూజలు హాజరైన మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, యువ నాయకుడు పినమని శ్రీనివాస్ తదితరులు గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా గ్రామాల్లో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువస్తామని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పిన హామీ ప్రకారం ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువస్తున్నామని చెప్పిన విధంగానే నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసి నిర్మాణాలను ప్రారంభిస్తున్నామని షాద్ నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి బాలరాజ్ గౌడ్ తెలిపారు. బుధవారం ఫరూక్ నగర్ మండలం మధురాపురం గ్రామంలో ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో గ్రామ నాయకులతో కలిస కలిసి బాలరాజ్ గౌడ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల పుల్లారెడ్డి, యువ నాయకుడు పినమోని శ్రీనివాస్, సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి తదితరు ప్రజలతో కలిసి గ్రామంలో ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్ సహకారంతో గ్రామానికి మొదటి విడుదల 24 ఇందిరమ్మ గృహాలు మంజూరు అయ్యాయని వివరిం చారు. అనేక విడుతలుగా ఇందిరమ్మ గృహాలను ప్రజలకు మంజూరు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సహకరించిన గ్రామస్తులకు



కార్యకర్తలకు నాయకులకు అందరికీ పేరుపేరునా బాల రాజు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దశల వారీగా గ్రామంలో అభివృద్ధి పనులు జరుగు తాయని ఎమ్మెల్యే శంకర్ సహకా రంతో గ్రామ అభివృద్ధి అన్ని రంగాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్ర మంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అమర్నాథ్ రెడ్డి కృష్ణయ్య బాబిత, గ్రామ కార్యదర్శి వంశి, గ్రామ నాయకులు బుచ్చిరెడ్డి, వేరేందర్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, రమేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గణేష్, సందీప్, పాండు నాయక్, వెంకటేష్ నాయక్, అక్బర్, జావీద్, సమద్ తదితరులు పాల్గొన్నారు..

## నాయకుడిగా మాటిచ్చి ఎమ్మెల్యేగా నెరవేర్చి గిరిజన మహిళకు ఇందిరమ్మ ఇల్లు







**జిల్లేడు చౌదరిగూడెం:**

జిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని మల్కాపహాడ్ తండాలో 2023 ఆగస్టు 09న పల్లె నిద్రలో భాగంగా గిరిజన మహిళ శివమ్మ ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడం నాయకునిగా, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా వీర్లపల్లి శంకర్.. మాట్లాడుతూ.. ఈ రోజు నాయకుడిగా వచ్చి హామీ ఇస్తున్న ఎమ్మెల్యేగా గెలిచి నీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి స్వయంగా భూమి పూజ చేస్తానని మాట ఇచ్చి బుధవారం అదే తండాలో గిరిజన మహిళకు ఇల్లు మంజూరు చేసి భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని గత స్మృతులను గుర్తు చేశారు. నాడు మాటిచ్చిన నాయకుడు నేడు ఎమ్మెల్యేగా నెరవేర్చినందుకు ధన్యవాదాలు అంటూ గిరిజనులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సన్మానించారు..

## ఎన్టీఆర్ ఓ యుగ పురుషుడు, ఆయనకు భారత రత్న పురస్కారం ఇవ్వాలి

**కమ్మ సేవా సమితి డివిజన్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు డిమాండ్**

**షాద్ నగర్ లో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ పరిధిలోని ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు 102 వ జయంతి వేడుకలను షాద్ నగర్ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కమ్మ సేవా సమితి షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు మాట్లాడుతూ.. తెలుగునేల పులకించి పోయే తెలుగు బిడ్డ, తెలుగు ప్రజలందరి చేత అన్నగారు అనిపిలిపించుకున్న మహానేత, దక్షిణ భారతదేశంలో పుట్టిన ముద్దుబిడ్డ చరిత్ర మరువని యుగపురుషుడు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అని తెలుగు నేల ఉన్నంత వరకూ ఆయన చి చిరస్మరణీయుడనీ, తెలుగు వారి సామాజిక రాజకీయ జీవనంలో ఎన్టీఆర్‌ది ఓ కీలక ఘట్టం అనీ ఆ మహానాయకుడి శత జయంతి ఉత్సవాలను రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకుంటున్నారనీ కొనియాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి ఆయన చేసిన గొప్ప సేవలను తెలుగు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని కొనియాడారు. ఆయన ఆలోచనలు అజరామరం.. ఆయన నాయకత్వం అద్భుతాల నిలయం.. ఆయన దారి అనితరసాధ్యం.. అంటూ కీర్తించారు. భారతీయ సినిమాపైనే కాకుండా దేశ రాజకీయాల్లోనూ చెరగని ముద్రవేసి తనదైన చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించుకున్న మహనీయుడు ఎన్టీఆర్ అనీ, కృషి ఉంటే మనుషులు రుషులవుతారనే పదానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచి చరిత్రలో యుగ పురుషుడిగా నిలిచిపోయిన ఎన్టీఆర్ శత జయంతి అందరికీ పండగ లాంటిదని అన్నారు. ఆయనకు గౌరవ ప్రదమైన భారత రత్న పురస్కారం ఇవ్వాలి అని అయిన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు బండారుపల్లి నాగేశ్వర రావు, పాతూరి సత్యనారాయణ, పినపాక ప్రభాకర్ , గుదే వసంత రావు, , మక్కపాటి మల్లేశ్వర రావు, నువ్వుల నాగేశ్వరరావు, ఆలపాటి పూర్ణ, కూకట్ల సత్యనారాయణ, రామ సుబ్బారావు, కొడాలి సురేష్, కృష్ణారావు, కోలారు సాంబయ్య, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, నాగేశ్వర రావు, కోటేశ్వర రావు, కట్టా అప్పారావు, గుదే మస్తాన్ రావు, కంకల్ శ్రీను, కట్టా హరి, కొత్త ప్రభాకర్, కొర్రపాటి శ్రీనివాస్, కనుమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## అర్హులైన ప్రతి నిరుపేదలకు అందిస్తాం

**- గ్రామాల్లో చివరి లబ్దిదారుడికి చేరే వరకు సంక్షేమ పథకాలు అందిస్తాం**

**ప్రతి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నాం**

**అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తాం**

**గత ప్రభుత్వం లో పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**



రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చాకలి గుట్ట తండా ,రంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు కు భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మంజుల తులసి రాం నాయక్, మండల పార్టీ అదక్షుడు జంగ నర్శింలు,మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్,చంద్రపాల్ రెడ్డి,రాజు నాయక్,రమేష్, తోట రాజగోపాల్, రూప్ సింగ్, లక్ష్మణ్ నాయక్ నర్సింలు, వెంకట్ చారి, వేణు, గుబురు నాయక్ దేవేందర్, హనుమంత్ గౌడ్ ,శ్రీను, గణేష్,ఆనంద్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీతో కలిసి

# జయంతి వేడుకల్లో పాల్గొన్న జనంపల్లి పురేందర్ రెడ్డి



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

పద్మశ్రీ ఎన్టీఆర్ రామారావు 102 జయంతి వేడుకలు వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ అభిమాన సంఘం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథులుగా హాజరవగా ఆయనతో కలిసి రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జన్నంపల్లి పురేందర్ రెడ్డి పూలమాలతోఎన్టీఆర్కు నివాళులు అర్పించారు. కేకు కట్ చేసి ప్రజలకు సీట్లు బట్టర్ మిల్క్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నేని శ్రీనివాసరావు దేవినేని ప్రసాద్ రామకృష్ణ వెల్ఫేర్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి చంద్రకాంత్ సంజీవరెడ్డి చంద్రశేఖర రావు శ్రీధర్ రావు సూర్యనారాయణ జి ప్రసాద్ సాంబశివరావు శివరామ ప్రసాద్ ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామారావు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో అభివృద్ధి చేసి మహిళలకు ఎన్నో సౌకర్యాలు కల్పించారని ప్రజలకు రెండు రూపాయల కిలో బియ్యం ప్రజలకు కరెంటు మంచినీటి సౌకర్యాలు రోడ్ సౌకర్యాలు కల్పించారని ఎమ్మెల్యే కొనియాడారు.

## కెపిహెచ్బి కాలనీలో ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 102 వ జయంతిని పురస్కరించుకొని, కే పి హెచ్ బి డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జే ఎన్ టి యు సర్కిల్ లోని ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం కే పి హెచ్ బి ఫేజ్-3 రమ్య గ్రౌండ్ తెదేపా దిమ్మె వద్ద అన్న ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి కేక్ కట్ చేసిన అనంతరం స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, శివ సత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల ఉమ, సుబ్బారావు, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, జాస్తి రమాదేవి, రేఖ, ఆదిలక్ష్మి, మదన్మోహన్, కిషోర్ కేతినేని, కే వి ఆర్ చౌదరి, అన్నే శాస్త్రి, చెరుకూరి రవి, ప్రసాద్, అట్లూరి ప్రవీణ్, సాయి కుమార్, వీరమాచనేని సాయి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతిని, తెలుగువారి గుర్తింపుని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు

## జనసేన నాయకుడు ప్రేమ కుమార్

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు అట్లూరి దీపక్ చౌదరి , కొల్లూరి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు కెపిహెచ్బి కాలనీ జేఎన్టీయూ దగ్గర గల నందమూరి తారక రామారావు విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ తారక రామారావు కళారంగాలకు బడుగు, బలహీన వర్గాలకు జీవితాంతం సేవ చేశారని , తెలుగు జాతిని తెలుగువారి గుర్తింపుని ప్రపంచానికి చాటి చూపించి తెలుగువారి గౌరవాన్ని కాపాడారని ఇటువంటి పేదల పెన్నిధి మళ్లీ మనలో పుట్టాలని కోరు కుంటూ రామారావు ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ పులగం సుబ్బు ,బలిజేపల్లి శంకర్రావు, టిడిపి నాయకులు అయినంపూడి శివన్నారాయణ, ప్రవీణ్ , రవి , కిషోర్ బాబు, టిడిపి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో జైహింద్ సభను విజయవంతం చేయండి



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

గురువారం జరగబోయే జైహింద్ సభ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నారనీ కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కేజేఆర్ కన్వెన్షన్ హాల్ లో బుధవారం జిల్లా ముఖ్య నాయకులతో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమావేశం నిర్వహించి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పేరుపేరునా అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి గర్వపడేలా రాజకీయాల్లో పెను మార్పులు తీసుకువచ్చిన మహానేత ఎన్టీఆర్

### సీనియర్ నాయకులు గొట్టిముక్కుల దేశాలు



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

తెలుగు తెరపై రాముడిగా, కృష్ణుడిగా, కర్ణుడిగా అద్భుత నటనను కనబరిచిన నటసింహం ఎన్టీఆర్ అని అంతేకాకుండా తెలుగు ప్రజలు తలెత్తుకునేలా రాజకీయ సంస్కరణలు చేసిన మహానీయుడు దివంగత నందమూరి తారకరామ రావు అని కూకట్పల్లి సీనియర్ నాయకులు బట్టిమొక్కుల (జస్వంత్ రావు) దేశాలు పేర్కొన్నారుమాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని భాగ్యనగర్ కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల విగ్రహం వద్ద దేశాలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ప్రవేశించి, తెలుగువారి గర్వంగా తెరపై ఉన్నంత గొప్పగా ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత అని అన్నారు.సినిమాలో విజయరథ రాజకీయాల్లో ప్రజల తీర్పుతో విజయం సాధించిన గొప్ప నేత అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి



తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన మహనీయుడు నందమూరి తారక రామారావు ప్రజల్లో చిరస్మరణీయుడనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కొనియాడారు. నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకల్లో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెచప్పుడు రాజకీయ, సినీ రంగాల్లో తనదైన ముద్ర వేసిన మహానుభావులు ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవా దృక్పథం అందరికీ ఆదర్శంగా నిలుస్తాయి. ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ వారి ఆధ్వర్యంలో హంగర్ ఫ్రీ వరల్డ్ కార్యక్రమం



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

వరల్డ్ హంగర్ డే' సందర్భంగా భారతదేశం, జాంబియా దేశాల్లో ప్రతిరోజూ 70 వేల భోజనాలు పంపిణీ చేయాలని నిర్ణయించిన మలబార్ యాజమాన్యం 'హంగర్ ఫ్రీ వరల్డ్' చారిటి లో భాగంగా బుధవారం కూకట్పల్లి ఏ.ఎస్ రాజు నగర్ లోని మలబార్ గోల్డ్, డైమండ్స్ వారి ఆధ్వర్యంలో 'హంగర్ ఫ్రీ వరల్డ్' చారిటి కార్యక్రమం నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమకి ఆదాయం నుండి 5% ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకి కర్చు పెడుతూ ఎంతో మంది పేదల కడుపు నింపుతున్న మలబార్ యాజమాన్యం %ఒ% వారి బృందానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పై తుకారం, పీ.ఎస్ రాజు, నర్సింహా నాయుడు మలబార్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన మహానేత ఎన్టీఆర్

### ఎమ్మెల్యే కృష్ణారావు



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన మహానేత దివంగత ఎన్టీఆర్ అని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వసంత నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన కృషి చేశారని కొనియాడుతూ ఆయనతో ఉన్న అనుబంధము గుర్తు చేసుకున్నారు. తెలుగు వారి ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేసిన గొప్ప మహానుభావుడు అని రాజకీయంగా ఎన్టీఆర్ విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారని కిలో 2 రూపాయల పథకం అమలు చేసి నిరుపేదల పాలిట దేవుడు అయ్యారని, క్రమశిక్షణ కు మారుపేరు అనీ ఆయన చూపిన మార్గం లోనే మేము ఇప్పటికీ నడుచుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, నాయకులు సాయి బాబు చౌదరి, శ్యామల రాజు, కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ డివిజన్లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

### శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

వివేకానంద నగర్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.కూకట్పల్లి డివిజన్ వివేకానంద నగర్ కాలనీలో ప్లాట్ నెం.131 నుండి గేట్ నెం.2 వరకు మరియు ఇతర బైలైన్స్ కు సంబంధించిన సిసి రోడ్ నిర్మాణంకు శంకుస్థాపన కార్యక్రమంలో శేరిలింగంపల్లి శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివేకానంద నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు స్థానిక ప్రజలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొత్తం 45 లక్షల రూపాయల అంచనా వ్యయంతో రోడ్ నిర్మాణం జరగనుంద నీ అధికారులు తెలిపారు.

# వీధి వ్యాపారులను ఆదుకోవాలి

### కూల్చివేతలపై జోనల్ కమిషనర్కు వినతిపత్రం అందించిన మాధవరం కాంతారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

మూసాపేట్ కూడలి నుంచి ఆంజనేయ నగర్ వెళ్లే దారిలో రోడ్డు విస్తరణలో భాగంగా కొన్ని రోజుల క్రితం జీహెచ్ఎంసీ అధికారులు తొలగించిన దుకాణదారులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు కోరారు. ఈ మేరకు బుధవారం బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మూసా పేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తో కలిసి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ గత 30 ఏండ్ల క్రితం నుంచి రోడ్డు పక్కనే 8 మంది దుకాణదారులు ఇక్కడ వ్యాపారం నిర్వహిస్తున్నారని, ఈ దుకాణాలను నాడు బండారు దత్తాత్రేయ ఎంపీగా, ఎమ్మెల్యే పీజేఆర్ హయాంలో ఎంపీ, ఎమ్మెల్యేల నిధులతో దుకాణ సముదాయాలను నిర్మించడం జరిగిందని అన్నారు. ఎంతో కాలంగా వ్యాపారం చేసుకుంటు జీవిస్తున్న వారిని జీహెచ్ఎంసీ అధికారులు ఎటువంటి సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండానే తొలగించి ఆస్తి నష్టం చేశారని అన్నారు. రోడ్డు విస్తరణ తరువాత మిగులుతున్న రోడ్డు పక్కనే ఉన్న 20 ఫీట్ల స్థలాన్ని బాధిత దుకాణదారులకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఏండ్ల నుండి వ్యాపారం చేస్తూ కుటుంబాలను పోషించు కుంటున్న వీధి వ్యాపారుల దుకాణాలను తొలిగించిడం అన్యాయమని బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అదేవిధంగా ఆంజనేయ నగర్ కాలనీలోగల ప్రభుత్వ ఖాళి స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాలనీవాసులకు ఉపయోగపడేలా పార్కును ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ను కోరగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు వినోద్, మల్లేష్, సైలేష్, నర్సింగ్, కృష్ణ, సోమశేఖర్, భగవంత్, గోపి, రాము, సత్యనారాయణ, కిషోర్, సూరిబాబు, ప్రేమ్, సంతోష్, జగదీష్, ప్రశాంత్, శ్రావణ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలోని డల్లాస్కు యువనేత వై. రవీందర్ యాదవ్

### బీఆర్ఎస్ రజతోత్సవాల కోసం వెళ్తున్న యువ నాయకుడు - శంషాబాద్ విమానాశ్రయంలో ఘనంగా వీడుకోలు

అమెరికాలోని డల్లాస్ నగరంలోనూ బీఆర్ఎస్ రజతోత్సవాలను నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏడాది పాటు రజతోత్సవాలను జరపాలని నిర్ణయించిన విషయం విదితమే..! అందులో భాగంగానే డల్లాస్ నగరంలో రజతోత్సవాల కార్యక్రమం కోసం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ తనయుడు వై రవీందర్ యాదవ్ బుధవారం డల్లాస్ కు బయలుదేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నుండి పలువురు నాయకులు రవీందర్ యాదవ్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. డల్లాస్లోని పెప్పర్అరేనాలో జూన్ 1న చేపట్టే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటారని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ తెలిపారు. అమెరికాతో పాటు.. వివిధ దేశాల్లోనూ ఏడాదిపాటు పార్టీ రజతోత్సవాలను నిర్వహిస్తుందని ఈ సందర్భంగా చెప్పారు.



# శేరిలింగంపల్లి డివిజన్ కాంటెస్టెడ్



కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. తెలంగాణ రాష్ట్ర బీసీఐకి వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ రవి యాదవ్ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా సుఖ సంతోషాలతో జీవించి సమాజంలో బ్రతుకుతూ మంచి పేరు తెచ్చుకో వాలని భగవంతుని కోరుతూ ఆశీర్వది ంచారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ కాంటిస్టేడ్ కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొని హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తూ నిండుగా నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా మరియు అష్టైశ్వర్యాలతో సమాజ సేవ చేస్తూ చల్లగా బ్రతికి మంచి పేరు తెచ్చుకొని అమ్మానాన్నల పేరు నిలబెట్టాలని భగవంతుని కోరుతూ ఆశీర్వదించడం జరిగింది. శేరిలింగంపల్లి యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి అందెల సత్యనారాయణ యాదవ్ రవి యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా వర్ధిల్లాలని సమాజ సేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని భగవంతుని ప్రార్థించారు. మారబోయిన రవి యాదవ్ గారి జన్మదిన వేడుకల్లో బెరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న సత్యనారాయణ యాదవ్ అశోక్ ఆటో యూనియన్ కార్యదర్శి మరియు అభిమానులు యువ నాయకులు స్నేహితుల పాల్గొని పెద్దల ఆశీర్వదిస్తూ స్నేహితులు హ్యాపీ బర్త్డే అని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# ఇది యుద్ధం కాదు ఆపరేషన్

**బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్ - షాద్ నగర్ లో తిరంగా ర్యాలీ ఘనంగా విజయవంతం**

**కబర్థార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా అని నినాదాలతో హెూరెత్తిన ర్యాలీ..**

**పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున విచ్చేసిన ప్రజలు**




షాద్ నగర్ నియోజక వర్గంలో పార్టీలకు అతీతంగా భారత సైనికులు ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు షాద్ నగర్ నియోజక వర్గంలోని ఆయా సంఘాలు, బీసీసేన, టీచర్స్ అసోసియేషన్, న్యాయవాదుల అసోసియేషన్, మానవహక్కుల సంఘం, బిజెపి, కాంగ్రెస్, తెరాస విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ తదితర సంఘాలు హాజరై పెద్దయెత్తున షాద్ నగర్ చౌరస్తా నుండి ఛత్రపతి విగ్రహ దగ్గర నుండి తిరిగి కాలేజ్ రోడ్ నుండి మళ్లీ చౌరస్తా వద్దకు పెద్ద ఎత్తున పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా కబర్దార్ అంటూ నినాదాలు చేస్తూ రావటం జరిగింది. చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేదికపై బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి షాద్ నగర్ ఇంచార్జ్ అందె బాబయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి విశ్వహిందూ పరిషత్ బండారి రమేష్ డాక్టర్ యూనియన్ నాగవర్ధన్ రిటైడ్ ఆర్మీ శ్రీనివాస్ రెడ్డి హరి భూషణ్ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముది రాజ్ అసెంబ్లీ అధ్యక్షులు శేఖరప్ప వరలక్ష్మి జయ స్వాతంత్ర్య సమర యోధులు నాగిళ్ల గోపాల్ ఆర్య వైశ్య సంఘం మలిపెద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది భారత సైనికులు చేసింది యుద్ధం కాదు ఆపరేషన్ అన్న విషయం గుర్తుపెట్టుకోవాలిలని ఆపరేషన్ అంటే దెబ్బ తగిలిన చోటనే ట్రీట్మెంట్ ఇవ్వటం అందుకే ఆపరేషన్ సింధూర్ తో మన భారతీయులను చంపిన పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపి భారతసైనికులు విజయం సాధించారని వారు అన్నారు. ఆపరేషన్ సింధూర్ ని భారత్ ప్రధాని నరేంద్ర మోదీ మహిళల చేతిలో పెట్టి పాకిస్తానీ ఉగ్రవాదులు ప్రాణాలను తియ్యటానికి మా దేశ ఆడవాళ్ళ శక్తి చాలు అని నిరూపించాడు అదే కాకుండా హిందూ ముస్లిం బేధాలు లేవు మాకు అని నిరూపించాడు ఈ కార్యక్రమంలో వెంకటేష్ గుప్తా, మురళి చెట్ల వెంకటేష్ వంశీ కృష్ణ, ప్యాట అశోక్ కూర్మయ్య మనోహర్ ప్యాట శ్రీకాంత్ జలజ శంకర్ మమత తదితర దేశ భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మారబోయిన రవికుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి సతీష్ రావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

గ్రేటర్ హైదరాబాద్ బి.ఆర్.ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని రవికుమార్ యాదవ్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ చౌరస్తా వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుబ్బరాజు, పీ ఎస్ రాజు, నర్సింహ నాయుడు, బ్రహ్మానంద రెడ్డి, మాధవ రెడ్డి, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహాయం



కొందుర్గు మండలం చెరుకుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇప్పలపల్లి నరసింహులు సోదరుడు ఇప్పలపల్లి కృష్ణయ్య భార్య ఇప్పలపల్లి పద్మమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందించారు. అలాగే కోందుర్గ్ మండల్ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ , జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి చెరుకుపల్లి సర్పంచ్ ప్రేమ్ కుమార్ పాల్గొని మరణం పట్ల చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ... ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భుతిని తెలియజేశారు. పాల్గొన్నవారు వార్డ్ మెంబర్ యన్ రమేష్ , సందీప్ కుమార్ , గ్రామ అధ్యక్షుడు నర్సింలు , జాకారం నరసింహులు, తుమ్మలపల్లి రామస్వామి , చిట్యాల చెన్నయ్య , వడ్డే చిన్నయ్య , వడ్డే శీను , వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మూసాపేటలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా మూసాపేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉప్పు రాము ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఉప్పురము నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు రాజకీయ, సినీ రంగాల్లో తనదైన ముద్ర వేసిన మహానుభావులు అని కొనియాడారు. ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవా దృక్పథం అందరికీ ఆదర్శంగా నిలుస్తాయ నీ చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలు.. ద్రవ్యోల్బణం కట్టడికి మార్గాలేవీ



**న్యూఢిల్లీ :** దేశంలో ఆహార పదార్థాల ధరలు మిగతా నిత్యావసరాల ధరలకన్నా అధికంగా పెరుగుతు న్నాయి. ఈ ఏడాది జులైలో అన్ని వస్తువుల ద్రవ్యోల్బణం మొత్తంగా 7.44 శాతం ఉంది. ఆహారధాన్యాలు, కాయగూరలు, పాల ఉత్పత్తులు, తదితర ఆహార పదార్థాల ధరల ద్రవ్యోల్బణం విడిగా చూస్తే 11.5 శాతం ఉంది. టమాటా వంటి కొన్నింటి ధరలు అసాధారణంగా పెరిగినందువలన వాటిని అధికంగా సరఫరా చేసేవిధంగా కొన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంది. దాని వలన ఆగస్టులో ఈ ద్రవ్యోల్బణం 10 శాతానికి చేరువలోకి వచ్చింది. మొత్తం ద్రవ్యోల్బణం కూడా 6.83 శాతానికి తగ్గింది. అయినప్పటికీ వినిమయ వస్తువుల ధరల పెరుగు దల, అందునా ఆహార ధరల పెరుగుదల ఇంకా ఒక తీవ్ర సమస్యగానే ఉంది. ఆహార ధరలు ఇలా వేగం గా పెరిగిపోతూ వుండడం అనేది కేవలం భారత దేశ సమస్యగా మాత్రమే లేదు. మూడవ ప్రపంచ దేశాలన్నింటితోబాటు సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో సైతం ఇది సమస్యగానే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన ధోరణి ఇది. మామూలుగా అందరూ దీనికి ఉక్రెయిన్ యుద్ధం కారణం అంటున్నారు. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా కొరత ఏర్పడిన మాట వాస్తవమే. కాని, ఇప్పుడు మనం చూస్తున్న ద్రవ్యోల్బణం యుద్ధం వలన వచ్చిన కొరత కన్నా, కొరత ఏర్పడబోతోందన్న ముందస్తు అంచనా ఫలితంగా వచ్చింది. యుద్ధం వచ్చిన తర్వాత వాస్తవంగా ఆహార ధాన్యాల సరఫరాలో కొరత ఇంకా ఏర్పడక ముందే ప్రపంచంలో ఆహార ధాన్యాల వ్యాపారంలో లాభాల రేటు చాలా దేశాల్లో పెరిగింది. ఇందుకు అనేక దాఖలాలు ఉన్నాయి. దీనిని బట్టి రాబోతున్న ఆహారధా న్యాల కొరతను దృష్టిలో ఉంచుకుని గుత్త వ్యాపార సంస్థలు ముందుగానే వాటి ధరలను పెంచేశారని స్పష్టమవుతోంది. మన దేశంలో కూడా ఇదే జరిగింది. అందుకే చాలామంది 'ద్రవ్యోల్బణం మీద ముందస్తు అంచనాలు' ధరల పెరుగుదలకు దోహదం చేశాయని అంటున్నారు. ఆహారధాన్యాల ధరలను నియంత్రించడానికి రెండు మార్గాలున్నాయి. మొదటిది, ప్రభుత్వం ద్రవ్య విధానాన్ని తగువిధంగా మార్పు చేయడం. ఇందులో వడ్డీ రేట్లను పెంచడం, రుణ లభ్యతను అదుపు చేయడం అనే రెండు చర్యలు ఉంటాయి. పాత రోజుల్లో ఇటువంటి సందర్భాలలో ఆహారధాన్య వ్యాపారులకు మాత్రమే రుణ లభ్యతను అదుపు చేసేవారు. దాని ఫలితంగా వారు ఎక్కువ నిల్వలను ఉంచుకోవడం సాధ్యపడేది కాదు. అప్పుడు ఆహారధాన్యాల ధరలు తగ్గేవి. కాని ప్రస్తుత నయా ఉదారవాద కాలంలో కొన్ని తరగతుల వ్యాపారులకు మాత్రమే నియంత్రణ అమలు చేయడం సాధ్యం కాదు. అందుచేత అందరికీ రుణ లభ్యతను అదుపు చేయాల్సి వుంటుంది. దీని వలన చిన్న, మధ్య తరహా పెట్టుబడిదారులు ఎక్కువగా దెబ్బ తింటారు. అది నిరుద్యోగం మరింత పెరగడానికి దారి తీస్తుంది. దాని వలన ప్రజల కొనుగోలు శక్తి మొత్తం మీద చూసినప్పుడు తగ్గిపోతుంది. అంటే ఆహారధాన్యాలకు డిమాండ్ తగ్గుతుంది. దానివలన ద్రవ్యోల్బణం తగ్గుతుంది. నయా ఉదారవాదం ద్రవ్యోల్బణానికి చూపించే పరిష్కారం ఇదే. రెండో పద్ధతి ఏమిటంటే, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించడం. అప్పుడు ప్రభుత్వం దగ్గరున్న నిల్వలు బహిరంగ మార్కెట్ లోకి కాకుండా నేరుగా ప్రజలకు చేరుతాయి. అప్పుడు నిల్వలు స్పెక్యులేటర్లకు అందుబాటులోకి లేకుండా పోతాయి. వినియోగదారులు బహిరంగ మార్కెట్ నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ వైపు మరలుతారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించి ఎక్కువ ఆహారధాన్యాలను ప్రజలకు అందించాలంటే అప్పుడు ప్రభుత్వం ఎఫ్‌సిఐ ద్వారా మరింత ఎక్కువగా ఆహారధాన్యాల సేకరణకు పూనుకోవలసి వస్తుంది. ఈ ఏడాది ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో 5 కోట్ల 21 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించాలని నిర్ణయించింది. ఈ పని చేస్తే తప్ప ప్రస్తుత ఆహారధా న్యాల ధరల పెరుగుదలను నియంత్రిం చడం సాధ్యం కాదు. ఎంతో అపఖ్యాతిని ఆర్జించిన నల్ల వ్యవసాయ చట్టాలు ఎంత పనికిమాలినవో ఇప్పుడు బాగా బోధపడుతుంది. రైతులంతా ఉద్యమించి ఆ చట్టాలను రద్దు చేసేవరకూ పోరాడారు గనుక సరిపోయింది. అలా కాకుండా, ఆ చట్టాలే అమలులో ఉండిన్లైతే మొత్తం దేశంలోని ఆహార ధాన్యాలన్నీ ప్రైవేటు రంగం గుప్పెట్లో ఇరుక్కుపోయి వుండేవి. అప్పుడు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి అసాధ్యం అయివుండేది. రైతుల పోరాటం ఈ దేశాన్ని కాపాడింది. అందువల్లే ప్రజా పంపిణీ వ్యవస్థ ఇంకా బతికి ఉంది!!

# అక్షరాస్యత ఉద్యమంగా సాగాలి !



**హైదరాబాద్:** అక్షరాస్యత వందకు వందశాతం సాధిస్తే ఏ దేశమైనా అభివృద్ధిలో దూసుకుని పోతుంది. అక్షరాస్యత తోనే సమాజ పురోగతి సాధ్యమవుతుంది. ఆరోగ్యపరంగా కూడా సమాజం బాగుపడుతుంది. ఏటా అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం జరుపుకుంటున్నా...లక్ష్యం మాత్రం నెరవేరడం లేదు. అక్షరాస్యతను వ్యక్తులు, సంఘాలకు అందించటం లక్ష్యంగా పాలకులు ముందుకు సాగాల్సి ఉంది. అక్ష్యరాస్యతా ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే, ఇది పిల్లల విద్యపైనేగాకుండా, వయోజన విద్య మీద కూడా దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది.1965లో యునెస్కో ప్రతిపాదనతో సెప్టెంబర్ 8, 1966న మొట్టమొదటి సారిగా ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం జరుపుకున్నారు. 2003-12 దశకంను యునైటెడ్ నేషన్స్ అక్షరాస్యత దశకంగా యునెస్కో ప్రకటించింది. ఆ దశకం అంతా లిటరసీ ఇనిషియేటివ్ ఫర్ ఎంపవర్‌మెంట్ పక్రియ ద్వారా అక్షరాస్యుల సంఖ్యను పెంచటానికి కృషి చేసింది. ఢాకాలో జరిగిన కార్యక్రమంలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, యునెస్కో డైరెక్టర్ జెనరల్ ఇరిన బొకోవా కలసి 2014 యునెస్కో అంతర్జాతీయ అక్షరాస్యత బహుమతిని అందించారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినం వేడుకలు వివిధ దేశాలలో ప్రత్యేక నేపథ్యాలుగా అందరికీ విద్య అనే లక్ష్యాలను చేరవేసే కృషి చేస్తున్నాయి. ఇతర యునైటెడ్ నేషన్స్ కార్యక్రమాలు యునైటెడ్ నేషన్స్ అక్షరాస్యత డికేడ్ నిర్వహిస్తున్నవి. మనదేశమే తీసుకుంటే ప్రభుత్వాలు విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయిస్తున్నాయి. వయోజనన విద్యావ్యాప్తకి గతంలో జరిగిన ప్రచారం కూడా జరగడం లేదు.నేటికీ ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యులు తీర్చడం లేదు. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలంగాణలో కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్యవైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా? అన్న చర్చ సాగింది. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌలిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? రీతిలో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను సిద్ధం చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడ తాయని అందరి అభిప్రాయం. నిపుణులు కూడా మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు.బోధన వేరని ఆయన అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో ఆసక్తి ఉండాల్సిందే. కానీ బోధన మాతృభాషలో కొనసాగాలి. ప్రతి ఒక్కరికి విద్య అన్నది నిర్బంధం కావాలి. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి. ప్రపంచంలోనే అనేక దేశాలు, అందులో అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాషలోనే ప్రాథమిక విద్యను బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటు న్నాయి. రష్యా,జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమం లోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాషలోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. భారతీయుడి ఆలోచన బ్రిటీష్ వాడిదిగా ఉండాలనే లక్ష్యంతో మెకాలే విద్యా విధానం ప్రవేశ పెట్టారు.

# కవిత వస్తానంటే కాంగ్రెస్ వద్దంటుందా ?



కవిత కొత్త పార్టీ వైపు అడుగులు వేస్తున్నారన్న ప్రచారం ఓ వైపు జరుగుతూంటే.. మరో వైపు మాత్రం ఆమె కాంగ్రెస్ లో చేరేందుకు ప్రయత్నిస్తున్నారన్న ప్రచారం ఊపందుకుంటోంది. రేవంత్ రెడ్డితో సంబంధం లేకుండా.. ఓ మధ్యవర్తి ద్వారా కాంగ్రెస్ హైకమాండ్ తో సంప్రదింపులు జరిపారని అంటున్నారు. ఢిల్లీ పర్యటనలో హైకమాండ్ ఈ విషయాన్ని రేవంత్ దృష్టికి తీసుకు వచ్చిందని చెబుతున్నారు. అయితే కేసీఆర్ కుటుంబంలో కలహాలకు తాము కారణం అనే విమర్శలు వస్తాయన్న కారణంగా ఇప్పుడే నిర్ణయం తీసుకోవద్దని రేవంత్ రెడ్డి సూచించినట్లుగా చెబుతున్నారు. నిజంగా కవిత కాంగ్రెస్ ను సంప్రదించారో లేదో కానీ అలా సంప్రదించి ఉంటే మాత్రం.. ఇప్పుడే చేర్చుకోబోము అని చెప్పేంత రాజకీయ నిర్ణయం కాంగ్రెస్ హైకమాండ్ చేసే అవకాశం ఉండదు. ఎందుకంటే కవిత చేరితే రాజకీయం ఎలా ఉంటుందో కాంగ్రెస్ నేతలకు బాగా తెలుసు. కవితో పాటు గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని అంటున్నారు. కవితను ఆపేస్తే వీరంతా ఆగిపోయే అవకాశం ఉంది.సొంత పార్టీ పెట్టుకోవడం ద్వారా ఏ మాత్రం ముందడుగు వేయలేనని.. షర్మిలలా అయిపోతామని కవిత అనుకుంటే మాత్రమే .. ఆమె ఇతర పార్టీల వైపు చూసే అవకాశం ఉంది. కవిత కాన్ఫిడెంట్ గా ఉన్నారని అందుకే కొత్తగా జాగృతి శాఖల్ని ఏర్పాటు చేసుకుంటున్నారని ఆమె సన్నిహితులు అంటున్నారు. అయితే కేసీఆర్ ఆమెను చివరి క్షణంలో అయినా బుజ్జగిస్తారని.. పార్టీ నుంచి, కుటుంబం నుంచి దూరం కాకుండా చూసుకుంటారని బీఆర్ఎస్ వర్గాలు ఇప్పటికీ నమ్మకంగా ఉన్నాయి.

# అంగన్వాడీ పిల్లలకు కుర్చీలు, ఆహార పదార్థాలు పంపిణీ



**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**
అనపర్తి రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బాబా నగర్ లో గల అంగన్వాడీ స్కూలు పిల్లలకు 8 కుర్చీలు, బిస్కెట్లు డ్రింక్స్ పంపిణీ చేయడం జరిగింది.బుధవారం బురిడీ దుర్గ లక్ష్మి జ్ఞాపకార్థం భర్త బురిడీ శ్రీనివాస్ (బాలాజీ) సహకారంతో ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి, గౌరవ అధ్యక్షులు,కోస్తాంధ్ర రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, ప్రతినిధులు నల్లమిల్లి విను రెడ్డి, చావలి శ్రీనివాస్, వీరబాబు,వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందించిన గొప్ప వరం రాజ్యాంగం

## చీకటి జీవితాల్లో వెలుగులు నింపేది చదువు ఒక్కటే

**వరంగల్ మే 28**

హైదరాబాద్ బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో ఏర్పాటుచేసిన గురుకుల అవార్డుల ప్రధాన ఉత్సవం కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు హైదరాబాద్ సోషల్ వెల్ఫేర్ గురుకులాల విద్యార్థులకు అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చీకట్లు కమ్ముకున్న పేద బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేది చదువు ఒకటే అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.అంబేద్కర్ అందించిన గొప్ప వరం రాజ్యాంగం అన్నారు. అంబేద్కర్ చెప్పిన పే బ్యాక్ టూ సొసైటీ ని ప్రతి ఒక్క విద్యార్థి పాటించాలన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరు తిరిగి సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేయాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోని విద్యా వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా విద్యార్థులు నిలవాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో రాష్ట్రంలో 55 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. టాలెంట్ ఎవరి సొత్తు కాదని కష్ట పడి చదివితే ప్రతి ఒక్కరికి విజయం సాధ్యమవుతుంది అన్నారు. మట్టిలో మాణిక్యాల్లా చదువుల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. టార్గెట్ యాక్షన్ ప్లాన్ తోనే గమ్యానికి చేరుకోవాలని అన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ప్రయోజనం

**- దిగుబడులపై ఆంక్షలు విధించాల్సిందే**

**- ఎగుమతులను పెంచే చర్యలు చేపట్టాలి**

**హైదరాబాద్:** సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూను కోవాల్సిన తరుణమిదేనని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజలంతా మళ్లీ ఉపాధి వదులకుని గ్రామాలకు తరలారని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అంటున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచి ఫలితం ఉంటుదని అంటున్నారు. తెలంగాణలో ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సిఎం కెసిఆర్ తాజాగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల గురించి సమీక్షించారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ..ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. ఇప్పటికే రెండుకోట్ల మందికి ఉపాధి గల్లంతయ్యిందన్న వార్తలు వస్తున్నా అది అంతకు మించి ఉంటుందని అంటున్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరం. స్థిరాస్తి రంగంలో అమ్ముడుకాకుండా నిర్మాణాలు భారీగా మిగిలిపోతున్నాయి.

# ప్లాస్టిక్ వద్దు.. పేపర్ బ్యాగే ముద్దు

**ప్లాస్టిక్‌తో పేరుకుపోతున్న కాలుష్యం**



**న్యూఢిల్లీ :** భూమిలో త్వరగా కరిగిపోయే పేపర్ బ్యాగ్‌ల పేరు మీద ఓ దినోత్సవాన్ని జరిపే పరిస్థితులు ఈ రోజుల్లో ఉన్నాయి. కారణం కాలుష్యం. ఇందుకు సంబంధించి కొన్ని కఠిన వాస్తవాలు తెలుసుకోవాలి. .ప్రతి సంవత్సరం జులై 12న ప్రపంచ దేశాలన్నీ పేపర్ బ్యాగ్ దినోత్సవాన్ని జరుపు తున్నాయి. తెల్లారితే చాలు... మనం ఏ షాపుకి వెళ్లినా... కూరగాయల ÷-ఓసం, టిఫిన్ల కోసం వెళ్లినా ..ప్లాస్టిక్ లేదా పాలిథిన్ కవర్లలోనే ఐటెమ్స్ ఇస్తుంటారు. వాడి పారేశాక... అవి భూమిలో కరగవు. కొన్ని వేలు, లక్షల సంవత్సరాలు కరగకుండా అలాగే ఉంటాయి. ఫలితంగా సముద్రాలు, నదులు, డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయి. చివరకు సముద్రాల్లో చేపల కంటే ప్లాస్టిక్ కవర్లే ఎక్కువ అనే రోజులు వచ్చేలా ఉన్నాయి. ఈ పాలిథిన్ కవర్ల బదులు మనమే పేపర్ బ్యాగులు వాడితే బాగుంటుందనే ప్రచారం మొదలైంది. వీటి వల్ల పర్యావరణానికి కాలుష్యం పెద్దగా ఉండదు. పైగా... ఇవి భూమిలో త్వరగా కరిగిపోతాయి.ప్రతి సంవత్సరం ఈ రోజున స్కూళ్లు, కాలేజీలు, యూనివర్శిటీల్లో పేపర్ బ్యాగుల వాడకం పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే పాలిథిన్ కవర్ల వల్ల కలిగే నష్టాలను వివరిస్తారు. అలాగే కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు కూడా ప్రజలను పేపర్ బ్యాగులు వాడమని ప్రోత్సహిస్తాయి. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి.అమెరికాకి చెందిన ఫ్రాన్సిస్ వోల్లే మొదటిసారి పేపర్ బ్యాగ్ యంత్రాన్ని తయారుచేశారు. ఓ రకమైన కలపతో ఈ బ్యాగులను తయారుచేస్తారు. 1871లో మార్గరెట్ నైట్... మరో యంత్రం చేశారు. అది ప్లాట్ బాటమ్ పేపర్ బ్యాగ్స్ తయారుచేసింది. ఆమెను గ్రాసరీ బ్యాగ్ మాతృమూర్తిగా పిలుస్తారు. ఇలా కాలక్రమంలో రకరకాల యంత్రాలు వచ్చి... మంచి పేపర్ బ్యాగులు తయారవుతున్నాయి.పేపర్ బ్యాగులు పర్యావరణానికి హాని చెయ్యవు. వీటిని వాడటం చాలా ఈజీ. వీటిలో ప్యాకింగ్ తేలిగ్గానే ఉంటుంది. ఇవి చూసేందుకు చాలా అందంగా ఉంటాయి. ఇవి భూమిలో విష వ్యర్థాలను వదలవు. వీటిని వాడేశాక... న్యూస్ పేపర్లు, మేగజైన్లు, పుస్తకాలుగా రీసైక్లింగ్ చెయ్యవచ్చు.గతేడాది 2022 నాటికి యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలంటూ 2017లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఆచరణలో అది అమలు కావడం లేదు. మన దగ్గర మార్కెట్‌లోకి వస్తున్న ప్లాస్టిక్‌లో 80 శాతం తిరిగి సముద్రంలోకి చేరుతుంది. ప్లాస్టిక్ నియంత్రణ, డిస్పోజల్‌కు సరైన పద్దతులు అమలు చేయకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతోంది.

# ఐక్యత అంటే తిట్టిపోయడమే కాదు..!

**హైదరాబాద్:** అవిశ్వాసం ముగిసిన తరవాత...పార్లమెంట్ సమావేశాలు ముగుస్తాయి. మళ్లీ యధావిధిగా మోడీ తన కార్యక్రమాలతో ముందుకు సాగుతారు. పార్లమెంటులో విపక్షాల ప్రశ్నలకు, ప్రస్తావనలకు కూడా సమాధానం రాకపోవచ్చు. ఎదురుదాడితో మోడీ సమాధానం చెబుతారని ఇప్పటికే సంకేతం ఇచ్చారు. లోక్‌సభలో ఇండియా కూటమి సభ్యులు ఎంతగా ఐక్యత ప్రదర్శించినా..మౌనముని మోడీ తన మనసులో నాటుకున్న భావజాలం నుంచి బయటపడకపోవచ్చు. ఇటీవల దేశవ్యాప్తంగా వానలు, వరదలు ముంచెత్తాయి. మణిపూర్ లో జాతుల ఘర్షణలు, హర్యానాలో విద్వేష జ్వాలలు ప్రజ్వరిల్లాయి. ఇప్పుడున్న విషమ పరిస్థితులలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ అంశాలపై దృష్టి సారించలేదు. చర్చించడానికి అవకాశం కూడా రాలేదు. ఇక ఉన్న కొద్దికాలంలో వస్తాయన్న ఆశకూడా లేదు. ఈ క్రమంలో ఇండియా కూటమి ఐక్యత మరింత బలపడితే తప్ప బిజెపి ప్రభుత్వంలో చలనం రాకపోవచ్చు. పార్లమెంట్ సమావేశాల్లో ఉభయ సభల్లోనూ ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలో చేరిన ప్రతిపక్షాలన్నీ ఐక్యంగానే కనిపించడం ఒక కీలక పరిణామం. అయితే ఈ ఐక్యత ఇకముందు కూడా ఉంటుందా అన్నది కూడా ముఖ్యం. మణిపూర్ విషయం లోనూ, అవిశ్వాస తీర్మానం విషయంలోనూ విపక్షాలు సమైక్యంగానే వ్యవహరించాయి. ఇకపోతే సుప్రీం తీర్పుతో మళ్లీ లోక్‌సభలో అడుగు పెట్టిన రాహుల్ గాంధీ మణిపూర్ ఘటనపై బుధవారం లోక్‌సభ వేదికగా కాంగ్రెస్ పక్షాన గట్టిగానే మాట్లాడారు. మోడీని రావణుడితో పోల్చారు. ఇది ఓ రకంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఆత్మస్థయిర్యం నింపేదే. గుజరాత్ కోర్టు శిక్ష విధించడం ఆ వెంటనే రాహుల్‌పై లోక్‌సభలో అనర్హత వేటు పడడం, బంగళా ఖాళీ చేయించడం ద్వారా రాహుల్‌కు ప్రజల్లో కొంత సానుభూతి కల్పించాయి. భారత జోడో యాత్ర, ఆయనకు సూరత్ కోర్టు శిక్ష విధించడం రెండూ రాహుల్‌కు ప్రజల్లోనూ, ప్రతిపక్ష కూటమి లోనూ కొంత ఆమోదయోగ్యత కలిగిన నేతగా ఆదరణ దక్కింది. అయితే ఏం లాభం ..తను మాట్లాడింది మాట్లాడిన రాహుల్ ఆ తరవాత సభనుంచి వెళ్లి పోయారు. నిజంగా శ్రద్ద ఉంటే సభలోనే ఉండి సమస్యపై శ్రద్ధ పెట్టాల్సిన రాహుల్ మంత్రి స్మృతి ఇరానీ తన ప్రసంగం ప్రారంభించగానే సభను వీడారు. ఇది నాయకుడి లక్షణం కాదు. బలపడడం అంటే కేవలం మోడీని తిట్టడమే కాదు. దేశంలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై పోరాడాలి. ఎంతగా అంటే మోడీ నోరు మెదిపేలా పోరాడాలి. ఈ తొమ్మిదేళ్ల మోడీ పాలనను గమనిస్తే.. దేశ రాజకీయాల తీరుతెన్నులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. మణిపూర్ లో హింసాకాండపై ప్రధానమంత్రి నోరు విప్పకపోగా మంటల్లో మండుతున్న ఆ రాష్ట్రాన్ని సందర్శించలేదు. ఇది ఓ రకంగా మోడీకి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ద్వారా ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్నాయని చెప్పుకున్నప్పటికీ ముఖ్యంగా తాము సంఘటితం అని చెప్పుకోగలగాలి. ఉమ్మడిగా ప్రభుత్వాన్ని ఎదుర్కొనే ప్రయత్నం చేయాలి. అది పార్లమెంటు బయటకూడా కనిపించాలి. ప్రజలకు విశ్వాసం కలిపించాలి. కేవలం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం వరకే సంఘటితం అయితే...ప్రజలు నమ్మరు. తమ ఐక్యతను ప్రదర్శించేందుకు కేవలం సమావేశాలు..విమర్శలతో సరిపెడితే చాలదు. ఇదే సమయంలో ఢిల్లీలో పరిపాలనా సర్వీసులను కేంద్రం హస్తగతం చేసుకునేందుకు ఉద్దేశించిన బిల్లు పాసయ్యింది. ఇది ఓ రకంగా పట్టణాలపై పెత్తనానికి సహకరించే బిల్లుగా చూడాలి. ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని గట్టిగా ఎదుర్కోవడంలో విపక్షం విఫలం అయ్యింది. ఈ క్రమంలో భవిష్యత్‌లో రాజకీయ సమీకరణలు ఏ విధంగా ఉండబోతున్నాయన్నది ఇప్పుడు దేశంలో పెద్ద చర్చగా మారింది. విపక్షాలు మోడీని నిలువరిస్తాయా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఆయా పార్టీలు అనుసరించిన వైఖరిని బట్టి ఇది అర్థం అవుతుంది. ఇకపోతే త్వరలోనే పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగ బోతున్నాయి. అన్ని ప్రాంతాల్లో ఐక్యంగా పోరాడేలా విపక్షాలు కార్యాచరణ రూపొందించుకోవాలి. ప్రజామోద యోగ్యమైన అంశాలతో ప్రజల ముందుకు వెళ్లాలి. ప్రజాక్షేత్రంలోనే తమ బలాబలాలను తేల్చుకునేందుకు సిద్ధం కావల్సి ఉన్నది. దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను పట్టుకుని ప్రజల ముందుకు వెళ్లాలి. కారణంగానే కావచ్చు...ప్రధాని మోడీ కూడా ప్రతిపక్షాల ఐక్యతపై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. పార్లమెంట్ సమావేశాల తర్వాత ప్రతిపక్షాలను ఎదుర్కోవడానికి మోడీ మరిన్ని ఎత్తులు వేయవచ్చు.ఈ క్రమంలోనే దేశంలో కాంగ్రెస్‌తో నిమిత్తం లేని, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులను పరోక్షంగా ప్రధాని మోడీ ప్రోత్సహిస్తూనే ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్ ఈ జాబితాలో ఉన్నారు. ఒడిషాలో బిజూ జనతాదళ్ కూడా ఈ జాబితాలో ఉంది. ఇకపోతే పరిస్థితులు బిజెపికి అంతగా అనుకూలంగా లేవు. అందుకు హిమాచల్, కర్నాటక ఫలితాలే ప్రబల నిదర్శనం. అలాగే 2019తో పోలిస్తే 2024 ఎన్నికలు కూడా బిజెపికి అంత ఈజీ కాకపోవచ్చు. ఇదంతా మోడీ నియంతృత్వ విధానాలే కారణంగా చెప్పుకోవాలి. ఆదానీ, అంబానీలను మోస్తూ..బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వారి విషయంలో ఏమీ చేయక పోవడం కూడా కారణం కావచ్చు. 2024 ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ రాకపోతే మోడీని బిజెపి ఆదరిస్తుందా అన్నది కూడా అనుమానమే. ఈ కారణంగానే ఏకమవుతున్న విపక్షాలు ఎంతగా సంఘటితంగా ఉంటాయన్నది కూడా ముఖ్యం. ఎందుకంటే విపక్షాల ఐక్యత అనగానే ప్రధాని ఎవరన్న ప్రశ్న ముందుగా వస్తుంది. ఇకపోతే పార్లమెంట్ సమావేశాల్లో మోదీ ప్రభుత్వాన్ని మణిపూర్ విషయంలోనో,ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు విషయంలోనే ఆత్మరక్షణలో పడవేసినంత మాత్రాన మోడీని ఢీకొట్టినట్లుగా భావించరాదు. రాహుల్ బుధవారం మోడీని రావణుడితో పోల్చారు. మణిపూర్‌ను దేశంలో అంతర్భాగంగా గుర్తించడం లేదని అన్నారు. మోడీ ఎందుకు మణిపూర్ వెళ్లలేదో విమర్శించారు. ఇంతవరకు బాగానే ఉన్నా రాహుల్ కూడా తన సత్తాను చాటుకునే అవకాశం లేకుండా చేసుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవిని వదులుకుని పార్టీని నడపలేని నేతగా అశక్తతను చాటుకున్నారు. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుని మోడీ దాడి వుంటుంది. ఆ దాడిని ఎదుర్కొని ప్రజల పక్షాలన విపక్షాలు నిలబడతాయా అన్నది చూడాలి.

# రాష్ట్రంలో మారుతున్న సమీకరణాలు

**- కాంగ్రెస్ సవాళ్లను ఎదుర్కొనేలా బిఆర్ఎస్ ప్లాన్**

**- రేవంత్ విసురుతున్న సవాళ్లపైనే ప్రధాన దృష్టి - కిషన్ రెడ్డి పగ్గాలు చేపట్టినా ప్రభావం నిల్**



**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అనేకులు సిద్ధపడటంతో.. బిజెపిలో కల్లోలం మొదలైందనే చర్చ సాగుతోంది. ఇప్పటకే బిజెపిలో చేరిన వారంతా అటు బిఆర్ఎస్‌లోనో ఇటు కాంగ్రెస్‌లోనే చేరిపోతున్నారు. విజయశాంతి కూడా మళ్లీ కాంగ్రెస్ గూటిలో చేరుతారన్న ప్రచారం సాగుతోంది. మెదక్‌లో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి బిజెపి నుంచి ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరారు. బిజెపి పగ్గాలు కిషన్‌రెడ్డికి అప్పగించాక పెద్దగా స్పందన కానరావడం లేదు. చేరికల సంగతి ఎలా ఉన్నా ఉన్నవారిని కాపాడుకోవడం బిజెపికి సాధ్యంకాక పోవచ్చన్న ప్రచారం ఉంది. ఎవరు ఉంటారో ఎవరు పోతారో చెప్పలేని పరిస్థితి. ఇదే సందర్భంలో రాహుల్ ఆదేశాలతో కాంగ్రెస్‌లో అసంతృప్త నేతలు తమ వైఖరిని మార్చుకున్నారు. జయసుధ లాంటి వారు బిజెపిలో చేరినా పెద్దగా లాభం కనపడం లేదు. ఇకపోతే తమ ప్రత్యర్థి కాంగ్రెస్ అన్న సంకేతాన్ని ఇప్పటికే బిఆర్ఎస్ ఇచ్చింది. ఇటీవలి అసెంబ్లీలో వ్యవహార మంతా కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తూ సాగింది. కాంగ్రెస్‌ను విమర్శించడానికే అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్న వాదనా ఉంది. మరోవైపు తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో కొంతమంది కోవర్టులు తయారయ్యారన్న ఆందోళనా ఉంది. కొందరు బిఆర్ఎస్ ఏజెంట్లుగా రేవంత్‌కు వ్యతిరేకంగా గూడుపుఠాణి చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కర్నాటక ఫలితాలు వచ్చేవరకు అంతా బీజేపీ వైపు చూసారు. రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ఇచ్చిన పార్టీగా ప్రజల ముందుంచుతున్నారు. రేవంత్ నాయకత్వంపై ముందునుంచీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహంగా ఉన్నారు. దీంతో వెంకట్‌రెడ్డి వికెట్ కూడా బిజెపి ఖాతాలో పడుతుందని అంతా అనుకున్నారు. కానీ కాంగ్రెస్‌కు సానుకూల వాతావరణం రావడంతో ఆయన కొంత వెనక్కి తగ్గారని అంటున్నారు. భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకత్వం పన్నిన వ్యూహంలో భాగంగా మునుగోడు అసెంబ్లీ నియోజకవ ర్గానికి ఉప ఎన్నిక రావడం.. అందులో రాజగోపాల్ రెడ్డి ఓడిపోవడం ద్వారా వెంకట్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. సాధారణ ఎన్నికలకు మరో పది నెలల సమయం ఉంది. ఇప్పటికే పరిణామాలు మారుతున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో మార్పులు వస్తాయి. బిజెపి కూడా ఇదే కోరుకుంటోంది. బిజెపి వ్యూహంలో భాగంగా ముందుగా కాంగ్రెస్ పార్టీని బలహీనపరచి తద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలిచేలా లోపాయకారి ఒప్పందం చేసుకుందన్న ప్రచారం సాగుతోంది. భారత రాష్ట్ర సమితిని దెబ్బ తీయాలన్న వ్యూహం నుంచి ఇప్పుడు కాంగ్రెస్ ను దెబ్బతీయాలన్న వైఖరితో బిజెపి ముందుకు సాగుతోంది. ఇదే బీజేపీ పెద్దల అసలు వ్యూహంగా కనిపిస్తోంది. నరేంద్ర మోదీ, అమిత్ షాల వ్యూహం కూడా ఇదే. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్‌లో పరిణామాలు ఏ రకంగా మారతాయో అనే చర్చ రాజకీయవర్గాల్లో జోరందుకుంది. మరోవైపు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రాబోయే రోజుల్లో ఆయన మరింతగా రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసే అవకాశం ఉందని రాజకీయవర్గాల్లో ప్రచారం సాగుతోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీసుకుంటున్న పలు నిర్ణయాల పట్ల అసహనంగా ఉన్నారని చర్చ మొదలైంది. ఈ వ్యాఖ్యలను కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఖండిస్తున్నా.. తాను పార్టీని వీడితే.. అందరికీ చెప్పే వెళతానని అంటున్నారు. అయితే వారు ఏ మేరకు కాంగ్రెస్‌కు డ్యామేజ్ చేస్తారన్నదే ముఖ్యం. ఇకపోతే తెలంగాణలో కాంగ్రెస్ నుంచి ఎదురవుతున్న గట్టి సవాళ్లను తక్కువగా చేయడానికిలేదు. బిఆర్ఎస్‌కు ఉనికి లేకుండా చేయడం ద్వారా కెసిఆర్ పాలనకు తెరదించాలన్న కక్షతో కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ సవాల్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఎలా ఎదుర్కొంటారన్నదే ఇప్పుడు సర్వత్రా ఆసక్తి కలిగిస్తోంది. బిజెపిని వ్యతిరేకిస్తున్న వారు కెసిఆర్ సవాళ్లను సమర్థిస్తున్నా..ఆయనతో గట్టిగా కలసి నడిచేందుకు ఎవరు కూడా అడుగు వేయడం లేదు. మరోవైపు జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలనుకుంటున్న కేసీఆర్‌కు పెద్దగా ప్రాధాన్యం లేకుండా పోయింది. అయితే దీనికి కెసిఆర్ కూడా ప్రతివ్యూహం పన్నే అవకాశం లేకపోలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రస్తుత రాజకీయాలను కెసిఆర్ ఎలా ఎదుర్కొంటారా అన్నది చర్చగా మారింది. ఇంట గెలిచి రచ్చ గెలవాలి అంటారు. జాతీయ రాజకీయాల సంగతి ఏమోగానీ, కేసీఆర్‌కు ఇప్పుడు స్వరాష్ట్రంలోనే సవాళ్ళు ఎదుర్కోవాల్సి వస్తోంది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసేందుకు ఒరిజనల్ కాంగ్రెస్ నేతలంతా ఒక్కటవుతున్నారు. అందుకే రేవంత్ భవిష్యత్ కూడా రానున్న ఎన్నికలతో ముడిపడి ఉంది. మొత్తంగా సమీకరణాలు ఎలా ఉన్నా ప్రజలు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారన్నది కూడా ముఖ్యం.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం 29-5-2025


## మానసిక దౌర్బల్యంలో విపక్షాలు !

భారత్ అన్న పేరును కూడా జీర్ణించుకోలేని దుస్థితి, దౌర్భాగ్య స్థితిలో మన దేశంలోని విపక్షాలు ఉన్నాయి. వారి కిచిడి కూటమికి పెట్టుకున్న ఇండియా పేరును చూసి భయపడి .. ఇండియా స్థానంలో భారత్ పేరును పెట్టుకున్నారని అంటూ ఆ కూటమి నేతలు చేసిన విమర్శలు చూస్తుంటే వీరు మన నేతలుగా ఉన్నందుకు సిగ్గుపడాలి. తనకుతాను ఓ గొప్ప మేధావిగా వర్ణించుకునే జైరామ్ రమేశ్ చేసిన విమర్శలు సిగ్గుతో తల దించుకునేలా ఉన్నాయి. అలాగే తానూ మేధావిననని ప్రకటించుకునే ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసిన నవ్వుల పాలయ్యారు. మన సంస్కృతి సంప్రదాయాలను సవాల్ చేస్తున్న డిఎంకె అధినేత స్టాలిన్ కూడా ఇలాగే వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాల ఐక్యతా బలాన్ని బీజేపీ గుర్తించిందని, అందుకే ఇండియా అనే పేరు వింటేనే భయపడుతోందని స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఆయన మానసిక దౌర్బల్యాన్ని సూచిస్తోంది. నిజానికి భారతదేశం అన్నది ఇవాళ కొత్తగా వచ్చిచేరలేదు. ప్రధాని మోడీ దీనిని ఎక్కడి నుంచో ఎత్తుకుని రాలేదు. ఇండియా పేరును భారత్‌గా మోడీ ఏమీ తర్జుమా చేయలేదు. భారత్ అన్న పదం కొత్తగా వచ్చినట్లుగా గగ్గోలు పెడుతున్న నేతలు ఇది గమనించి వ్యాఖ్యలు చేసివుంటే గౌరవంగా ఉండేది. అలాకాకుండా వారు చేసిన వ్యాఖ్యలు...దేశాన్ని అవమానించినట్లుగానే భావించాలి. ఇండియా పేరుని భారత్‌గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వాదనలో అర్థం లేదు. రాజ్యాంగంలోనే భారత్ పేరు ప్రస్ఫుటంగా ఉంది. సెప్టెంబర్ 9న జీ 20 సదస్సు ముగియనుంది. ఈ సందర్భంగా విపక్షాలకు ప్రత్యేక విందుకు ఆహ్వానించారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అయితే...ఈ ఆహ్వానపత్రికలో భారత్ అని ఉండటంపై విపక్షాలు మండి పడుతున్నాయి. ఇండియా అంటే భారత్ అన్న సోయి కూడా లేని విపక్షాలు తమ కిచిడీ కూటమి పేరు ఇండియా కావున పేరు మార్చారని చేస్తున్న వితండవాదం నవ్వు తెప్పించేదిగా ఉంది. మన దేశం పేరును ఆంగ్లంలోనూ' ఇండియా'నుంచి ' భారత్ మార్చబోతున్నారని గగ్గోలు చేస్తున్న వారు..భారత్ అన్న పదం ఇంగ్లీష్‌లోనూ పలికితే వచ్చే నష్టం ఏమిటన్నది అర్థం కావడం లేదు. దేశాన్ని ఏలిన, రాష్ట్రాలను ఏలుతున్న కాంగ్రెస్, ఆప్, టిఎంసి, డిఎంకె తదితర పార్టీలు పిచ్చిపట్టినట్లుగా చేస్తున్న వాదనలు, వ్యాఖ్యలు దేశాన్ని అవమానించేవిగా ఉంటున్నాయి. భారత్ అధ్యక్షతన ఈ వారాంతంలో జి20 శిఖరాగ్ర సదస్సు దేశరాజధాని న్యూఢిల్లీలో జరగనుంది. ఈ సమావేశానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నేతలు హాజరు అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే వీరికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 9న వీరికి ప్రత్యేక విందుఏర్పాటు చేశారు. ఈ విందు కోసం ఇప్పటికే రాష్ట్రపతి భవన్‌నుంచి అతిథులకు ఆహ్వానాలు అందాయి. అయితే ఈ ఆహ్వానంపై 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా ' ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించి ఉండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తమకు అందిన ఆహ్వానంలో ఈ మార్పును గుర్తించిన కాంగ్రెస్ పారీ టట్విట్టర్ వేదికగా కేంద్రప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది.నిజానికి ప్రసిడెంట్ అన్న పదం కూడా తొలగించి అధ్యక్ష్ అన్న పదం జోడించి ఉంటే బాగుండేది. పూర్తి భారతీయూకరణ జరిగేది. 'రాజ్యాంగం లోని ఆర్టికల్ 1లో ఇంతకు ముందు 'ఇండియా: అది భారత్' అని ఉంటుంది. అటు జి20 సదస్సు కోసం రూపొందించిన బుక్‌లెట్‌లో కూడా దేశం పేరును 'భారత్'గా పేర్కొన్నారు. ' భారత్, మదర్ ఆఫ్ డెమోక్రసీ' అని అందులో రాశారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశం పేరు మార్పుపై ఊహాగానాలు జోరందు కున్నాయి. ఆంగ్లంలో నూ 'ఇండియా'నుంచి 'భారత్'గా పేరు మారుస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం తీసుకురానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రాజ్యాంగంలో 'ఇండియా: దట్ ఈజ్ భారత్'అని ఉండగా.. ఇకపై ' భారత్' అని మాత్రమే ఉండేలా సవరణ చేయనున్నట్లు తెలుస్తోంది. పేరు మార్పుతో ఉలిక్కిపడ్డ ఇండియా కూటమి నేతలు తమకు తోచిన వ్యాఖ్యలను చేసారు. రాష్ట్రాల సమాఖ్య పైనా జరుగుతున్న దాడి అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ సామాజిక మాధ్యమాల వేదికగా కేంద్రంపై ధ్వజమెత్తారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సహా ప్రతిపక్షాలకు చెందిన పలువురు నేతలు కూడా కేంద్రం తీరుపై తమకు తోచిన విధంగా మండిపడ్డారు. ఈ నెల 18నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఈ ప్రతిపాదనలు తీసుకురానున్నట్లు విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరో వైపు అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కూడాదీనిపై ఓ ట్వీట్ చేశారు.' రిపబ్లిక్ ఆఫ్ భారత్..మన నాగరికత అమృత్‌కాల్ వైపు వేగంగా అడుగులు వేస్తుండడం గర్వంగా ఉంది' అని రాసుకొచ్చారు. దేశం పేరు మార్పుపై వస్తున్న ఊహాగానాలకు ఈ ట్వీట్ మరింత బలం చేకూర్చినట్లు అయింది. కేంద్రంలోని అధికార ఎన్‌డిఎ కూటమిపై పోరుకు జట్టు కట్టిన విపక్షాలు తమ కూటమి పేరును ' ఇండియా' అని ప్రకటించిన విషయం తెలిసిందే. దేశం పేరు మీద తమ కూటమికి పేరు పెట్టుకోవడంపై అప్పట్లో బిజెపి నేతలనుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆ తర్వాత దేశం పేరును 'భారత్'అని మార్చాలంటూ డిమాండ్లు కూడా వినిపించాయి. నిజానికి మనదేశం పేరు భారత్ అని..దానిని కొనసాగిం చాలని మేధావులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా ఇదే వాదన చేశారు. ఈ క్రమంలోనే దేశం పేరు మార్పుపై ఊహాగానాలు రావడంతో రాజీకీయ నేతలు ఉలిక్కి పడ్డారు. దేశానికి ఏదో ప్రమాదం జరిగిందన్న రీతిలో మాట్లాడారు. దేశం పేరును భారత్‌గా ఉచ్ఛరిస్తే లేదా పలికితే లేదా రాసుకుంటే.. లేదా మార్చుకుంటే విపక్షాలకు వచ్చిన ఇబ్బంది ఏమిటని దేశ ప్రజలు నిలదీయాల్సి సమయమిది. వారి కుహనా రాజకీయాలను తూర్పారా బట్టాలి. ప్రతిదానికి యాగీ చేసే వారిని ఎక్కడిక్కడ నిలదీసి అడగాల్సి ఉంది. హిందీలో 'జనగణమన అధినాయక జయహే భారత్ భాగ్య విధాత' అని చదువుతాం. దీనిని మార్చు కుందామా అన్నది విపక్షాలు చెప్పాలి. ఇండియన్ ముజాహిదీన్, ఈస్ట్ ఇండియా కంపెనీ కూడా తమ పేర్లలో ఇండియాను చేర్చాయి. ఇలాంటి పేర్లు సమంజసమేనా అన్నది విపక్షా నేతలు వెల్లడించాలి. ఇదే ఎజెండాతో వారు ఎన్నికలకు వెళ్లాలి. ప్రజలను భారత్ అన్నందుకు మోడీని తిరస్కరించాలని ఓట్లు అభ్యర్థించాలి. అప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో కూడా తెలుస్తుంది.

# రాహుల్‌ను ప్రధాని చేయడమే సోనియా లక్ష్యం

**- ఇండియా కూటమి నేతలు ఇందుకు అంగీకరిస్తారా - రాజకీయ సమీకరణలో కాంగ్రెస్ ప్రేక్షకపాత్ర !**



**హైదరాబాద్:** దేశంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. బిజెపి ముక్త భారత్ కోసం గట్టిగా నినాదం ఇచ్చిన కెసిఆర్ ఇప్పుడు సైలెంట్ అయ్యారు. ఆ నినాదాన్ని ఇండియా నేతలు అందుకున్నారు. అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్, రైతురాజ్యం అంటూ కెసిఆర్ తన నినాదాన్ని మొదలు పెట్టినా అది తెలంగాణ దాటి వెళ్లలేకపోయింది. తెలంగానలో అమలవుతున్న ఉచితవిద్యుత్ పథకాన్ని దేశమంతా విస్తరిస్తామని కూడా ప్రకటించారు. అయినా ఎక్కడా స్పందన రాలేదు. తెలంగాణలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కెసిఆర్ ముందుగా ఇంటి సమస్యలపై దృష్టి సారించాల్సి ఉంది. బీహార్‌లో నితీశ్ కుమార్ కూడా బిజెపితో తెగదెంపులు చేసుకున్నాక ఇండియాతో జట్టుకట్టారు. ఆయన కూడా గట్టిగానే బిజెపి ముక్త భారత్ అన్న గళం వినిపిస్తున్నారు. ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్, బెంగాల్లో మమతా బెనర్జీ, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ వంటి నేతలు బిజెపి వ్యతిరేక నినాదాలను గట్టిగా వినిపిస్తున్నారు. వీరంతా ఒక్కతాటిపైకి వచ్చి ఇండియా కూటమిగా ఏర్పడి మోడీ ముక్త భారత్ అన్న నినాదంతో ముందుకు సాగుతున్నారు. దేశ రాజకీయాలను దశాబ్దాల పాటు శాసించిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు చుక్కాని లేని నావలా తయారైంది. దేశంలో జరుగుతున్న పరిణామాలను అది పెద్దగా పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ఇంటి సమస్యలతోనే ఆ పార్టీ సతమతమవుతోంది. నాయకత్వ సమస్య ప్రధానంగా పార్టీని వేదిస్తోంది. ఎవరు నాయకుడంటే చెప్పలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉంది. ఇంటిని చక్కబెట్టుకునే పనిలో ఉండగానే సీనియర్లు ఒక్కక్కరూ పార్టీని వీడారు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఆ పార్టీ ఉంది. అందుకే మోడీ వ్యతిరేక కూటమికి సంబంధించిన వ్యవహారాల్లో పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. అన్ని పార్టీలను కూడగట్టే పనికూడా నితీశ్ లాంటి వారు చేసిపెట్టారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హత్యానంతరం కాంగ్రెస్ పార్టీ క్రమంగా బలహీనపడిపోవడం మొదలైంది. పివి పగ్గాలు చేపట్టాక కాంగ్రెస్ బలంగా తయారైనా అర్జున్ సింగ్, సీతారామ్ కేసరి, మాధవరావు సింధియా లాంటి వారు ఆయన కుర్చీకి ఎసరు పెట్టారు. సోనియాగాంధీ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం కొనసాగినంత కాలం పివిని పూర్తిగా పక్కన పెట్టింది. అదే పార్టీకి శాపంగా మారింది. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపించినప్పటికీ ఆ పార్టీ పునాదులు బలహీనపడటం మొదలైంది. వృద్ధ జంబుకాల కౌగిలిలో ఉన్న పార్టీ ఆ తర్వాత యువతతో సంబంధాలు కోల్పోతూ వచ్చింది. అధ్యక్ష పదవిని కూడా కర్గేకు అప్పగించినా... సోనియా రాహుల్ పెత్తనంలోనే పార్టీ నడుస్తోంది. పోయిన ఇమేజ్‌ను కాపాడుకునే ప్రయత్నంలో కాంగ్రెస్ ఇండియా కూటమిలో చేరింది. దశాబ్దాలపాటు అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో అనేక అవలక్షణాలు ప్రవేశించాయి. తమకు తిరుగు లేదన్న ధోరణిలో ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడంతో ఇప్పుడు పూర్తిగా చచ్చుపడి పోయింది. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కన్నూమిన్నూ కానక వ్యవహరించింది. అధికారంలో ఉన్నప్పుడు నియంతృత్వ పోకడలకు పోయిన కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షాలకు ప్రథమ శత్రువుగా మారింది. పలు సందర్భా లలో లెఫ్ట్ రైట్ అన్న తేడా లేకుండా ప్రతిపక్షాలు అన్నీ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సంఘటితమయ్యాయి. అదే సమయంలో వివిధ రాష్ట్రాలలో బలమైన నాయకులను కాంగ్రెస్ పార్టీ దూరం చేసుకుంటూ వచ్చింది. యూపీఏ హయాంలో పార్టీ అధిష్ఠానం చుట్టూ కోటరీ చేరి పార్టీకి చేటుచేశారు. పార్టీ నాయకత్వంలో నిబద్ధత కొరవడటంతో అనేక మంది కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడుతూ పార్టీని దెబ్బతీశారు. 2014 ఎన్నికల నాటికి నరేంద్ర మోదీ తెర మీదకు రావడంతో ఆయన రాజకీయ ఎత్తుగడలను గ్రహించలేకపోయిన కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయింది. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. 2019 ఎన్నికల్లో రెండవసారి ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. రాహుల్ గాంధీ అస్త్ర సన్యాసం చేయడంతో పార్టీలో పట్టు సడలింది. పార్టీకి అండగా నిలవాల్సిన యువ నాయకుడు రాహుల్‌గాంధీ బాధ్యతలు చేపట్టడానికి నిరాకరించడంతో ఉన్న నాయకులు కూడా నమ్మకం కోల్పోయారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చుక్కాని లేని నావలా తయారైంది. అప్పటి వరకు కాంగ్రెస్‌లో గబ్బిలాల్లో పట్టుకుని అధికారాన్ని పొందిన సీనియర్లు తమ నిజస్వరూపం బయట పెట్టుకోవడం మొదలు పెట్టారు. పార్టీలో యువ నాయకత్వం ఎదగడంలో సైంధవ పాత్ర పోషించినవారే అధిష్ఠానాన్ని తప్పుబట్టడం మొదలెట్టారు. ఈ క్రమంలో అనేకమంది మెల్లగా జారుకున్నారు. మధ్యప్రదేశ్‌లో కమల్‌నాథ్‌కు అధికారం అప్పగించడంతో జ్యోతిరాదిత్య సింధియా కినుక వహించి చివరకు భారతీయ జనతా పార్టీలో చేరి ప్రస్తుతం కేంద్ర మంత్రి అయ్యారు. రాజస్థాన్‌లో కూడా ఇంచుమించు ఇదే పరిస్థితి. సచిన్ పైలట్ పార్టీలో కీలక నేతగా ఎదిగినా, ఆయన నాయకత్వ లక్షణాలను గుర్తించని కాంగ్రెస్ అధిష్ఠానం మరో వృద్ధనేత అశోక్ గహ్లోత్‌ను ముఖ్యమంత్రిని చేసింది. రాహుల్‌గాంధీ అభిమతానికి విరుద్ధంగా మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ముఖ్యమంత్రుల ఎంపిక జరిగింది. ఈ ఎంపికలో కాంగ్రెస్ సీనియర్లు కీలక పాత్ర పోషించారు. సీనియర్ల ఒత్తిడికి సోనియాగాంధీ తలొగ్గారు. ఈ పరిణామంతో తాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి నప్పటికీ పార్టీ సీనియర్లు తనను స్వేచ్ఛగా పనిచేయనీయరన్న అభిప్రాయానికి వచ్చిన రాహుల్ గాంధీ దూరంగా ఉండటం మొదలెట్టారు. ఈ క్రమంలో ఇంటిని కూడా చక్కబెట్టుకోలేని దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. ఇప్పుడు అధికారమే లక్ష్యంగా,రాహుల్ ను ప్రదాని చేయడమే కర్తవ్యంగా సోనియా విపక్షాలతో సఖ్యతకు దిగారు. ఇప్పుడు ఇండియా కూటమి నేతలంతా రేపు రాహుల్ ప్రధాని అభ్యర్థి అన్నదానికి కట్టుబడి ఉండాల్సిందే. అందువల్ల ఇండియా కూటమి ఎప్పుడు విచ్ఛిన్నం అవుతుందో చెప్పలేం.

# విపత్తు నిర్వహణ తక్షణ అవసరం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్డీఆర్‌ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్దపడాలి. అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహాయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొందించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది.

# మోడీని నిలువరించే నేత ఎక్కడ



భారత రాజకీయాల్లో బలమైన నేతగా తనను తాను సృష్టించుకున్న వ్యక్తి మోడీ. ప్రజలు కూడా ఇప్పుడు మోడీకి ట్యూన్ అవుతున్నారు. అందుకే ఎర్రకోట వేదికగా మరోమారు వచ్చే ఏడాది పంద్రాగస్ట్‌కు జెండా ఎగురేస్తానని ధీమాగా చెప్పారు. ప్రజల్లో మోడీపట్ల ఉన్న భావనతోనే ఆయన కూడా భరోసాగా ఉన్నారని అనుకోవాలి. అలాగే ఇలాంటి భరోసా కల్పించకుంటే ప్రజలు కూడా వెనక్కి తగ్గుతారు. మోడీ వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తేలిగ్గా కొట్టి పారేసినా..మోడీ వ్యాఖ్యలపై ప్రజల్లో ఎక్కడా వ్యతిరేకత కానరావడం లేదు. అందుకే మోడీని ఎదరించి మాట్లాడేంతగా ఎవరు కూడా సిద్దంగా లేరు. అంతెందుకు మొన్నటికి మొన్న పార్లమెంటులో అవిశ్వాసం పెట్టిన విపక్ష నేతలు..తాము వాగదల్చుకున్నది వాగి లోక్‌సభను వీడారు. చివరి వరకు మోడీ ఉపన్యాం వింటూనో లేదా..ఆయన మాటలకు మధ్యలో అడ్డం తగులుతూ ఎదరించే ప్రయత్నం చేయలేదు. మణిపూర్‌పై చర్చకు పట్టుబట్టిన నేతలు, మోడీ సమాధానం చెబుతున్న సమయంలో పత్తాలేకుండా పోయారు. మణిపూర్‌లో గతంలో జరిగిన ఘాతుకాలను మోడీ ఏకరువు పెట్టారు. అక్కడ పాలనచేసిన కాంగ్రెస్ వీటిని ఎందుకు నిలువరించలేదని ఏకిపారేశారు. ఆ సమయంలో భారతమాతను హత్యచేశారన్న కాంగ్రెస్ నేత రాహుల్ సభలో లేరు. మొత్తానికి మొన్నటి పార్లమెంట్ సమావేశాల్లో విపక్షాల ఐక్యత కావచ్చు..దేశం ఎదుర్కొంటున్న సమస్యలపైనా కావచ్చు వారికి చిత్తశుద్ద లేదని అర్థం అయ్యింది. ఎంతగా అంటే దేశం పట్ల మోడీకి ఉన్ననిబద్దత కూడా ఈ నేతలకు పైసవంతు కూడా లేదు. అందుకే ప్రజలు మోడీకి జై కొడుతున్నారు. ఇప్పటి వరకూ మోదీని జాతీయ స్థాయిలో ఎదుర్కోగలిగిన నేత ఎవరూ గత తొమ్మిదేళ్లలో ఆవిర్భవించలేదు. ముఖ్యంగా ఉత్తరాదిలో ఆయన ను ఢీకొనగలిగిన నేత ఎవరూ లేరు. రాహుల్ గాంధీ, ప్రియాంక తదితరులంతా డమ్మీలని వరుస ఎన్నికల్లో తేలిపోయింది. అమేథీలో రాహుల్‌ను ఓడించిన మోడీ, వచ్చే ఎన్నికల్లో సోనియాను కూడా పార్లమెంట్ ముఖం చూడ కుండా చేయగలరనడంలో సందేహం లేదు. కేవలం విమర్శలకు మా÷-తరమే పరిమితమైన రాహుల్ కాంగ్రెస్‌ను నడపడం కూడా అసాధ్యం అని తేలిపోయింది. ఆయనకు నాయకత్వ లక్షణాలు ఉంటే కాంగ్రెస్ పార్టీ కాడిని భుజాన మోసే వారు. మమతా బెనర్జీ, శరద్ పవార్ స్వరాలు బలహీనంగా మారాయి. ఇప్పుడు కెసిఆర్ ఒక్కరే గట్టిగా మోడీకి వ్యతిరేకంగా స్వరం వినిపిస్తున్నట్లు కనిపిస్తున్నా..అదికూడా మేకపోతు గాంభీర్యంగానే కనిపిస్తోంది. అయితే కెసిఆర్‌కు సవాలక్ష లోపాలు ఉన్నాయి. అవినీతి విషయంలో ఆయన ఎక్కడో ఓ చోట ఎప్పుడో ఒకప్పుడు దొరికిపోక తప్పదు. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ జాతీయ స్థాయిలో మోదీకి ప్రత్యర్థిగా మారేందుకు అవకాశం ఉందన్న ప్రచారంలో భాగంగా కాంగ్రెస్‌ను కలుపుకుని విపక్షాల ఐక్యతకు పాకులడుతున్నారు. ఇండియా పేరుతో ముందుకు సాగుతున్నారు. అయితే మోడీకన్నా గొప్పగా పాలన చేసే నేత కానరాక పోవడంతో ప్రజలు కూడా మానసికంగా బిజెపికి మొగ్గు చూపుతున్నారు. ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల నేతలు అవినీతిలో మునిగి పోయారు. నేరుగా కుంభకోణాల్లో ప్రమేయం కలిగి ఉన్నారు. ఆయా రాష్ట్రాల్లో వీరిపట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. బెంగాల్లో మమత కావచ్చు...ఎపిలో జగన్ కావచ్చు..తెలంగాణలో కెసిఆర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎక్కడా నిఖార్సయిన నేత కానరావడం లేదు. తెలంగాణ సిఎం కెసిఆర్ కేంద్రాన్ని దుమ్మెత్తిపోస్తూ తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. కర్నాకటలో కూడా అవినీతి నేతల కారణంగానే బిజెపి ఓడిపోయిందని గుర్తించాలి. ఇకపోతే దేశంలో విపక్షాల ఐక్యత అన్నది ఎండమావిగా మారింది. ఇండియా పేరుతో జట్టు కట్టినా అదంతా కేవలం ఎన్నికల వరకే అని ప్రజలకు కూడా అర్థం అవుతోంది. ప్రజల్లో మోడీ పట్ల భ్రమలు తొలగిపోయాయని చెబుతున్న వీరు గత పదేళ్ల యూపిఎ పాలనా వైఫల్యాలను మాత్రం అంగీకరించడం లేదు. మోడీది ధృతరాష్ట్ర కౌగిలి... ఎవరినైనా విదిల్చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య.. అద్వానీనే వదిలించు కున్నప్పుడు ఇక ఎవ్వరైనా ఆయనకు ఒక్కటే.. అంటూ ప్రచాం సాగిస్తున్నా.. ప్రజల్లో మాత్రం పెద్దగా ప్రత్యమ్నాయం కనిపించడం లేదన్న భావన వ్యక్తం అవుతోంది. రాజకీయ పరమపద సోపాన పటంలో మోడీ నిచ్చెనలు ఎక్కుతూ వస్తున్నారు. ఎక్కడా పాములు మింగకుండా జాగ్రత్త పడ్డారు. ఈ క్రమంలో అవినీతిపై ఇడి కొరడా ఝళిపిస్తోంది. సిబిఐ విచారణలు సిద్దంగా ఉన్నాయి. ఎప్పుడు ఏ నేతపై దాడులు జరుగుతాయో తెలియడం లేదు. అందుకే మోడీ అన్నా, కేంద్రం అన్నా అంతా భయపడుతున్నారు. అవినీతి మరకలు లేకుంటే భయపడాల్సిన పనిలేదు. అంతెందుకు మహిళ అయిన తనను ఇడి విచారించడాన్ని ఎమమెల్సీ కవిత సవాల్ చేశారు. అవినీతి మరక లేకుంటే విచారణకు భయపడాల్సిన పనిలేదు. అందుకే తమ అధికారం కాపాడుకోవం ఎలా అన్న భావనలో ప్రాంతీయపార్టీల నేతలు ఉన్నారు. దేశంలో అనేక ప్రాంతీయ పార్టీల నేతలు ప్రధాని మోదీకి స్నేహహస్తం చాచడం తప్ప మార్గం లేదని కూడా భావిస్తున్నట్లుగా ఉంది. పార్లమెంట్‌లో కూడా ప్రతిపక్షాలు కలిసికట్టుగా పోరాడలేని పరిస్థితి ఇటీవలి సమావేశాల్లో చూశాం. మహారాష్ట్రలో అనూహ్యంగా శివసేన చీలిపోయి బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత శివసేన ఉనికి లేకుండా పోయింది. శరద్ పవార్ కూడా ఊగిసలాటలో ఉన్నారన్న వార్తలు వస్తున్నాయి. మొత్తంగా దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తిరుగులేదనే అభిప్రాయం అంతటా తలెత్తింది. పశ్చిమ బెంగాల్లో మంత్రి పార్థా ఛటర్జీ స్థావరాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేసి భారీగా నగదు స్వాధీనం చేసుకోవడంతో అవినీతి బట్టబయలు అయ్యింది. మంత్రిని అరెస్టు చేసిన తర్వాత తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ పిల్లిలా మారారు. బిహార్‌లో నితీశ్ కుమార్ ఎన్డీఏను వీడి రాష్ట్రీయ జనతాదళ్‌తో చేతులు కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం అనేది .. కేవలం తనను తాను కాపాడు కోవడానికి చేసిన ప్రయత్నంగా చూడాలి. ఎక్కడ తన పదవికి ఎసరు పెడతారో అని భావించి ఆయన ఓ రకంగా ముందు జాగ్రత్త పడ్డారు. అయితే బిజెపి ఎప్పుడో ఒకప్పుడు అక్కడా ఎత్తులు వేయకుండా ఉంటుందా అన్నదే ప్రశ్న. విపక్షాలన్నీ అవినీతిలో ఎక్కడో ఒకచోట దొరికి పోయేవే. కనుక ప్రజల్లో కూడా వీరిపట్ట పెద్దగా నమ్మకం లేకుండా పోయింది. అందుకే మోడీ మరింత విశ్వరూపం ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా మోదీ దేశంలో ఒక సామాజిక శక్తిగా, బలమైన భావజాలానికి ప్రతినిధిగా అవతరించాడు. అన్నింటికి మించి హిందుత్వ వాదిగా బలమైన పునాదులు వేసుకున్నారు. వివిధ పార్టీల్లో ఉన్న మెజార్టీ హిందువులు కూడా ఇప్పుడు మోడీ ఛరిష్మాకు తలవంచుతున్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలన్నీ మోడీ తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారు.

# రాజకీయవేడిలో తెలంగాణ ముఖచిత్రం...

**నల్లగొండ:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడడంతో రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలు మరింత దూకుడును పెంచాయి. ఎవరికి వారు తమ పట్టు నిలుపుకోవాలన్న ప్రయ త్నంలో బలసమీకరణలకు సిద్ధం అవుతున్నారు. ఎన్నికల ప్రచార పర్వాన్ని మరింత ముమ్మరం చేసే పనిలో అన్ని పార్టీల నేతలు నిమగ్నమయ్యారు. అలాగే గెలుపు గుర్రాలపై లెక్కలు వేసుకుం టున్నారు. అభ్యర్థుల వడపోత కూడా ఎవరిస్థాయిలో వారు చేస్తున్నారు. ఈ క్రమంలో జనంగో డును పట్టించుకోకుండా ముందుకు సాగుతు న్నారు. ఇక్కడి సమస్యలపై పెద్దగా చర్చించడం లేదు. బిఆర్‌ఎస్ మాత్రం తామే అభివృద్ధి చేశామని ప్రచారం చేసుకుంటోంది. తెలంగానలో ఉన్న పథకాలు ఎక్కడైనా ఉన్నాయా అంటూ సవాళ్లు విసరుతున్నారు. చేరికలు, సమావేశాలు, ఆయారామ్ గయారామ్‌లతో ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ సెగలు పుట్టిస్తోంది. ఎన్నికకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ ఇంకా విడుదల కాకముందే బిఆర్‌ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికలను సవాల్‌గా తీసుకుని పనిచేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో గెలవడం అన్నది అన్ని పార్టీలకు అనివార్యంగా మారింది. ఈ నేపథ్యంలో బిఆర్‌ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు నువ్వా? నేనా? అన్నట్లుగా తలబడుతున్నాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు భారీ బహిరంగ సభలను ఏర్పాటే చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. ఇందులో భాగంగా అక్టోబర్‌లో వరంగల్ వేదికగా బిఆర్‌ఎస్ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయి ంచింది. ఇక కాంగ్రెస్ కూడా బహిరంగ సభ కోసం ఏర్పాట్లు చేసుకునే పనిలో నిమగ్నమైంది. ఇకపోతే ఎన్నికలో గెలవడం ద్వారా హ్యాట్రిక్ సాధించి తమకు తిరుగు లేదని చెప్పాలని బిఆర్‌ఎస్ ఒకింత దూకుడుగానే ముందుకు సాగుతోంది. మంత్రి కెటిఆర్ అన్నీతానై వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజు వ్యూహాత్మకంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గడప..గడపకు ప్రచారం చేస్తూ దూసుక పోతున్నారు. వరంగల్ సభకు ముఖ్య మంత్రి కెసిఆర్ హాజరవుతుండడంతో పార్టీ శ్రేణు లంతా ఇప్పటి నుంచే జనసమీకరణలో నిమగ్నమ య్యారు. పెద్దఎత్తున బహిరంగ సభకు జనాలను తరలించే విధంగా ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ఈ నేపథ్యంలో బిఆర్‌ఎస్‌కు చెందిన పలువురు నేతలకు బాధ్యతలను అప్పగించబో తున్నారు. రాష్ట్రంలో మరోసారి తమకు ఎదురులే దని నిరూపించుకోవాలన్న కసితో గులాబీ నేతలు ఉన్నారు. కెసిఆర్ కూడా ఇదే వైఖరితో ఉన్నారు. మునుగోడులో విజయం సాధించడం అన్నది ఈజీ అన్న భావనలో బిజెపి బోల్తా కొట్టింది. తరవాత బండి సంజయ్‌ను మార్చడంతో బొక్క బోర్లా పడింది. ప్రస్తుతం రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌కు ప్రత్యావ న్నాయం తామే అని పదేపదే పేర్కొంటున్న బిజెపి నేతలకు చెక్ పడినట్లు అయ్యింది. ఎన్నికలో విజయం సాధించడంపై దృష్టి సారించిన కమలనా ధులు అమిత్ షా పాల్గొనే బహిరంగ సభను ఏర్పా టు చేస్తున్నట్లు సమాచారం. ఆయన సమక్షంలో చేరికలను ప్రోత్సహించా లని చూస్తున్నారు. రాష్ట్ర ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మ కంగా తీసుకున్నా కాంగ్రెస్ వారిలో ఐక్యత కానరావడం లేదు. రేవంత్ నాయకత్వంలో పనిచేసేందుకు నేతలు సిద్దంగా లేరు. ఈ నేపథ్యంలో మన తెలంగాణ మన కాంగ్రెస్ అనే నినాదంతో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పూర్తి స్థాయిలో ప్రచారంలోకి దిగనున్నారు. పూర్తి స్థాయిలో ప్రచారాన్ని సాగించే విధంగా ఇన్‌చార్జ్ మాణిగం ఠాకూర్ ఇప్పటికే పార్టీ సీనియర్ నేతలతో మంతనాలు కూడా సాగించారు. ఎన్నికలు ముగి సేంత వరకు నాయకులు ఎవరు పార్టీ క్రమ శిక్షణ ను దాటవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే విబేధాలు ఏమైనా ఉన్నా వాటిని పూర్తిగా పక్కనపెట్టాలని సూచించారు. తప్పకుండా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందన్న సంకేతాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ గెలుపు గుర్రానలు సిద్దం చేస్తోంది.ఆయా నియోజక వర్గా ల్లో గెలిచేవారి జాబితాను రేవంత్ సిద్దం చేసుకుం టున్నారని సమాచారం. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థికి గద్దర్ తనయుడు సూర్యను బరిలోకి దింపాలని రేవంత్ ప్లాన్ చేస్తున్నారని ప్రచారం.

# గుట్కా దందాతో అక్రమ సంపాదన

## దాడులు చేస్తున్నా ఆగని వ్యాపారం

**నిజామాబాద్:** రాజకీయాల్లో రాటుదేలేందుకు అడ్డమైన దందాలన్నీ చేస్తున్న వారు కొందరు ఉన్నారు. డబ్బులు దండిగా ఉంటేనే రాజకీయం నడుస్తుంది. అందుకోసం ఎలాంటి గడ్డి తినడాని కైనా వెనకాడడం లేదు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఈ గుట్క వ్యాపారాన్ని కొందరు రాజకీయ నేతల అండతో గుట్టుగా సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో గుట్కా వ్యాపారాన్ని నేతల అండదండలతో జరిగేదని, అయితే పోలీసు శాఖ సీరియస్‌గా ఉండడం వల్ల గుట్కా వ్యాపారంపై దాడులు జరుగుతన్నాయి. అడపాదడపా పెద్ద ఎత్తున్న స్వాధీనం చేసుకుంటున్నారు ఈ దాడుల్లో లక్షల రూపాయల గుట్కాను స్వాధీనం చేసుకుని పలువురిపై కేసులు నమోదు చేస్తున్నారు. జిల్లాలో గుట్కాను పూర్తిగా నిర్మూలిం చేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకుని గుట్కా వ్యాపారంపై నిఘా పెట్టి ఖచ్చితమైన సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నారు. అయితే మహారాష్ట్ర నుంచి తీసుకుని వచ్చి ఇక్కడ అమ్మకాలు సాగిస్తున్నారు. ఎప్పటికప్పుడు గుట్కాను పోలీసులు స్వాధీనం చేసుకుని దానిని రవాణ చేస్తున్న వారిని అదుపులోకి చేసుకుని వారిపై కేసులు నమోదు చేస్తున్నా, వ్యాపారాలు ఆగడం లేదు. దీంతో గతంలో ఈ వ్యాపారం చేసిన వారు మానివేయడంతో దీనిని తిరిగి మరి కొందరు వ్యక్తులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇతర రాష్ట్రాల్లో తయారవుతున్న వివిధ రకాల గుట్కాను అక్రమ మార్గాన రవాణ చేస్తున్నారని సమాచారం. పోలీసుల కళ్లుకప్పి కొందరు అక్రమార్కులు ఈ వ్యాపారాలను సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రహస్య ప్రదేశాల్లో నిలువ చేసి చిల్లర వర్తకులకు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై నిఘా పెట్టిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఇటీవల భారీ ఎత్తున గుట్కా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేస్తూ వచ్చారు. కొంతకాలంగా కొందరు వ్యక్తులను ముందు పెట్టి ఓ నేత వెనుక ఉండి చక్రం తిప్పుతూ ఈ వ్యాపారం జరిపిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యాపారం చేస్తున్న వారిపై ఫిర్యాదు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఈ వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు సమాచారం. అయితే గుట్కాను రవాణ చేసిన సమయంలో పట్టుపడ్డ వారు మాత్రం అసలు సూత్రధారుల పేర్లను బయట పెట్టడడం లేదని తెలుస్తోంది.

# కార్పోరేట్‌కు దీటుగా విద్యారంగం వృద్ది చెందాలి

## నిధులు వెచ్చించి స్కూళ్లను బలోపేతంచేయాలి

## టీచర్ల రిక్రూట్‌మెంట్‌తో పరిపుష్టం చేయాలి

అమరావతి : ప్రభుత్వ విద్యా రంగాన్ని కార్పొరేట్‌కు దీటుగా మారుస్తామని, పాఠశాలల ముఖ చిత్రాన్ని మార్చి వేస్తామని ప్రకటించింది. సూచనల కోసం ఒక నిపుణుల కమిటీని వేశారు. ప్రైవేటు సంస్థల నియంత్రణకు రెండు కమిషన్లు నియమించారు. 'నాడు-నేడు' మొదలైంది. గొప్ప విద్యావేత్తలను, పరిపాలనా దక్షులను వివిధ కమిటీల్లోకి ఆహ్వానించారు. జగన్ ప్రభుత్వం కొలువు తీరగానే గతంలో ఎప్పుడూ లేనట్టు విద్యారంగ సంస్కరణల కోసం కసరత్తు ప్రారంభించింది. 'అమ్మ ఒడి' ప్రకటనతో ఇది మొదలైంది. తరచూ స్వయంగా ముఖ్యమంత్రి సమీక్షలు చేసి, దిశా నిర్దేశం చేస్తున్నారు. నిజానికి మన పాఠశాలలు కనీస వసతుల్లేవు. మన ప్రమాణాలు నానాటికి తీసికట్టుగా మారుతున్నాయి. గ్రామీణులు, పేదలు, కింది వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నారు. మధ్యతరగతికి సైతం చదువు భారంగా మారింది. ఊహించలేనంత అసమానతలు ఒకటో తరగతి నుంచే ఎదురవుతున్నాయి. ప్రస్తుతం చేపడుతున్న పథకాలు, సంస్కరణలు ఈ సమస్యల నుంచి మన పాఠశాల విద్యారంగాన్ని గట్టెక్కించగలిగితే అంతకు మించి ఆశయం మరోటి ఉండదు. పిల్లల చదువులు భారమైనందు వల్ల మన అక్షరాస్యత తక్కువగా వుందని, ప్రైవేటు చదువు మరీ భారంగా వుందని ఈ పథకాన్ని తెచ్చామంటుంది ప్రభుత్వం. సమస్యకు మూల కారణం ఊళ్లో బడి దివాళా తీయడం. కనీస వసతులు, చదువులు లేక ప్రజల్నించి దూరం గావడం. నిరుపేదలు కూడా ప్రైవేటును ఆశ్రయించడం. అమ్మ ఒడికి రూ.6,300 కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వం, అదే సొమ్ముతో మన పాఠశాలల్ని చూడముచ్చటగా మార్చి వుంటే అద్భుతాలు జరిగేవి. రెండు మూడేళ్లలో వీటి రూపురేఖలే మారి పొయ్యేవి. మంచి చదువు పేద పిల్లలకూ దక్కేది. ఆ ఊరి పిల్లలు ఆ ఊరి బడి లోనే చదివే స్థితి వుంటే మన విద్యారంగం ఎలా వుంటుందో ఒకసారి ఊహించుకొంటే ఇది తెలిసొస్తుంది. ప్రభుత్వ బడిని మార్చకుండా తల్లి దండ్రులకు నగదు ఇవ్వడం వల్ల మార్పు వస్తుందనుకోవడం పొరపాటే. విమర్శలు వచ్చే సరికి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తామని 'నాడు-నేడు' పథకం తెచ్చారు. నలభై వేల పై చిలుకు స్కూళ్ల నుంచి 15 వేల స్కూళ్లను ఎంపిక చేసి వీటికి తొమ్మిది రకాల వసతులు కల్పిస్తామని ఉత్తర్వు లిచ్చారు. నిర్బంధంగా ప్రస్తుతం తెలుగు మీడియంలో వున్న పాతిక లక్షల మందిని ఇంగ్లీషు మీడియంలోకి మారి తీరాలనడంగా ఉంది. నిపుణుల కమిటీలన్నీ ప్రాథమిక విద్య వరకైనా మాతృభాషా మీడియం వుండి తీరాలంటున్నాయి. నూతన విద్యా విధానం కూడా ఇదే చెబుతోంది. ప్రభుత్వం నియమించిన కమిటీ కూడా ఇదే పేర్కొంది. కేంబ్రిడ్జి, అజీం ప్రేంజీ ఫౌండేషన్లు చేసిన పరిశీలనల్లో ఇంగ్లీషు మాధ్యమం తీవ్ర నష్టం తెచ్చిందని తేలింది. ఆంగ్ల మాధ్యమాన్ని మొండిగా ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు. మొదట మాతృభాషలో ప్రారంభించి ఒకానొక దశలో ఆంగ్లంలోకి మళ్లించాలని మాత్రమే చెబుతున్నారు. నవోదయ, కేంద్రీయ విద్యాలయాల్లో జరుగుతున్నదీ ఇదే! ఇంగ్లీషు మీడియం పెడితే మంచి చదువు చెప్పేసినట్లు అవుతుందనుకొంటుంది ప్రభుత్వం. ప్రస్తుత టీచర్లు దీనికెంత అర్హులన్న ప్రశ్న కూడా వుంది. పిల్లల చదువుల్ని మూల్యాంకనం చేసి, క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, మారుతున్న అవసరాలకు తగ్గ పాఠ్యాంశాలు రూపొందించి, శిక్షణలిచ్చి ఎప్పటికప్పుడు సృజనాత్మకంగా బోధనాభ్యసనాలు సాగేలా చూసే బాధ్యత ఎస్.సి.ఆర్.టి వారిది. జిల్లా విద్యా శిక్షణా సంస్థలది.

# మా లక్ష్యం ఇదే.. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

**కడప, మే 28:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహానాడులో ఆయన మాట్లాడుతూ.. ఇంతవరకు శక్తిమేర పార్టీని సమర్థంగా నడిపానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నా బలం, బలగం.. టీడీపీ నాయకులు, కార్యకర్తలేనని పేర్కొన్నారు. ఇంతవరకు జరిగిన అన్ని మహానాడుల కంటే కడప మహానాడు ప్రత్యేకమన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు టీడీపీ ఉంటుందని, రానున్న 40 ఏళ్లకు ప్రణాళికలు రూపొందించుకున్నామని స్పష్టం చేశారు. ఫ్యాక్షనిజం, నక్సలిజాన్ని తుదముట్టించిన పార్టీ టీడీపీ అన్నారు. గత ఐదేళ్లు ఏపీలో శాంతిభద్రతలు లేవని, వైసీపీ హయాంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయిని హత్య చేసి ఆ నింద మనపై మోపాలని చూశారని అయితే తప్పు చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదన్నారు. తప్పు చేసిన వారిని ఎట్టిపరిస్థితిలోనూ వదిలిపెట్టేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఏపీలో గంజాయిని పూర్తిగా నియంత్రిస్తామన్నారు. శాంతిభద్రతలను ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. తప్పు చేసినవారి పట్ల చండశాసనుడిలా ఉంటానని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమకు ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని ఫైర్ అయ్యారు. రాయలసీమను ఎడారి కానివ్వమని, రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. అలాగే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు



తెలిపారు. బనకచర్ల వరకు నీరు తేవాలన్నదే తమ లక్ష్యమన్నారు. నదుల అనుసంధానం పూర్తి చేస్తామని, నదీ జలాల వినియోగంలో ఏపీ చివరి రాష్ట్రమని, నదుల అనుసంధానంతో తెలంగాణకూ లాభమేనని చంద్రబాబు వివరించారు. ఈ అంశంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం జరగదని, సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే తప్పేంటి? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు వంటివి అని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఇద్దరిదీ ప్రేమ వివాహం.. భార్యను అత్యంత దారుణంగా..



భార్యాభర్తల బంధం అన్న తర్వాత గొడవలు సహజం. గొడవలు లేకపోతేనే ఆ బంధం సాఫీగా సాగదు. ఎప్పుడో ఓ రోజు టైటానిక్ షిప్‌లా కుప్పకూలిపోతుంది. అయితే, గొడవలు భార్యాభర్తల బంధాన్ని బలోపేతం చేసేలా ఉండాలి కానీ.. తుంచేలా ఉండకూడదు. కొన్ని సార్లు గొడవల సమయంలో క్షణికావేశం కారణంగా దారుణాలు జరుగుతూ ఉంటాయి. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవటం.. చంపుకోవటం వంటివి కూడా జరుగుతుంటాయి. తాజాగా, ఓ భర్త గొడవ సందర్భంగా భార్యను కత్తితో పొడిచి చంపేశాడు. పది సార్లు అత్యంత పాశవికంగా పొడిచి మరీ ఆమె ప్రాణాలు తీశాడు. ఈ సంఘటన కర్ణాటకలోని చిక్కమంగళూరులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. కర్ణాటకలోని చిక్కమంగళూరు తాలూకా, కైమారాకు చెందిన కీర్తి, అవినాష్ భార్యాభర్తలు. 4 ఏళ్ల క్రితం ఇద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి రెండున్నర సంవత్సరాల ఓ కూతురు కూడా ఉంది. గత వారం ఇద్దరూ కలిసి బంధువుల పెళ్లికి కూడా వెళ్లి వచ్చారు.

కారణం ఏంటో తెలీదు కానీ, కొద్దిరోజుల క్రితం ఇద్దరి మధ్యా గొడవ మొదలైంది. ఆ గొడవ చినికి చినికి గాలి వానలా తయారైంది. అవినాష్ భార్య మీద కోపంతో ఊగిపోయాడు. కత్తితో ఆమెపై దాడి చేశాడు. దాదాపు 10 సార్లు ఆమెను పొడిచి చంపేశాడు. అనంతరం అక్కడినుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కీర్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడు అవినాష్ కోసం గాలిస్తున్నారు. మర్డర్ జరగటానికి గల సరైన కారణం ఏంటో తెలీదని పోలీసులు అన్నారు. దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# భోలారి ఎయిర్‌బేస్‌పై విరుచుకుపడిన భారత్

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ తో భారత బలగాలు పాక్ ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేసి, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. దీంతో పాక్ భారత సరిహద్దు స్థావరాలపై డ్రోన్లు, క్షిపణలతో దాడులకు దిగింది. ఇందుకు ప్రతిగా భారత్ పెద్దఎత్తున జరిపిన వైమానికి దాడుల్లో పలు పాక్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. వీటిలో పాక్‌కు కీలక వైమానిక స్థావరంగా ఉన్న భోలారి ఎయిర్ బేస్ ఒకటి. భారత్ దాడి చేసిన సమయంలో ఈ ఎయిర్‌బేస్‌లో నాలుగు 'వెస్టన్' ఫైటర్ జెట్‌లు, సాబ్ 200 ఎయిర్‌క్రాఫ్ట్ ఉన్నట్టు తాజా కథనం వెలువడింది. పోర్ట్ సిటీ కరాచీకి కేవలం 100 మైళ్ల దూరంలో ఈ ఎయిర్‌బేస్ ఉంది.



**భోలారి ఎయిర్‌బేస్ ప్రత్యేకత ఏమిటంటే..**

పాకిస్థాన్ మిలటరీ కీలక వైమానిక స్థావరాల్లో ఒకటిగా ఈ భోలారి ఎయిర్‌బేస్ ఉంది. ఇది విమానాలను నడుపుతున్న 19 స్క్వాడ్రన్, ఆపరేషన్ కన్వర్షన్ యూనిట్ (ఓసీయూ)లకు నిలయంగా ఉంది. భారత్ వైమానికి దాడుల తర్వాత గత మంగళవారంనాడు మాక్సర్ టెక్నాలజీస్ తీసిన ఉపగ్రహ చిత్రాలు పాకిస్తాన్‌లోని పలు ఎయిర్ బేస్‌లు తీవ్రంగా దెబ్బతిన్నట్టు వెల్లడించాయి. వీటిలో రావిల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్, సర్గోదాలోని పీఏఎఫ్ బేస్ ముషాఫ్, భోలారి ఎయిర్ బేస్, జకోబాబాద్‌లోని పీఏఫ్ బేస్ షెహబాజ్ ఉన్నాయి. నాలుగురోజుల పాటు జరిగిన దాడుల్లో భారత వాయుసేన నిర్దిష్ట వ్యూహంతో ఆపరేషన్ నిర్వహించడంతో పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్‌కు ఇటు భూతలంలోనే కాకుండా అటు గగనతలంలోనూ గట్టి దెబ్బ తగిలింది. ముఖ్యంగా రెండు పక్షాల మధ్య 9-10 తేదీల మధ్య రాత్రి కీలక దాడులు చోటుచేసుకుని మే 10వ తేదీ వరకూ కొనసాగాయి. భారత బలగాలు దాడికి బెంబేలెత్తిన పాక్ కాల్పుల విరమణకు ప్రతిపాదన చేయడంతో భారత్ అందుకు అంగీకరించింది.

# ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆర్మీ అధికారులు.. ఇంతకంటే సాక్ష్యం ఏంకావాలి..

**సింగపూర్:** పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ (%ూఎష్ట్రఅంష్ట్రవని ధ్రీుఅవతీయవవ%) ఎండగట్టారు. ఆ దేశ ఉగ్రవాదానికి సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో ఎన్నో సాక్ష్యాలున్నాయని చెప్పారు. జాతీయ భద్రత, దేశ సార్వభౌమాధికారం అనేవి రాజకీయ విభేదాలకు అతీతమమని చెప్పారు. ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగా అధికారంలో ఉన్న ప్రభుత్వంతో తమకు విభేదాలు ఉండొచ్చుని, కానీ నా దేశం, నా దేశ భద్రత విషయానికి వచ్చేటప్పటికి శక్తివంచన లేకుండా పోరాడతామని అన్నారు. దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని, అలాంటి సందర్భాల్లో రాజకీయ ప్రయోజనాలను పట్టించుకోమని తెలిపారు. పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందనడానికి ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయని, ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాక్ మిలటరీ ఉన్నతాధికారులు పాల్గొనడమే ఇందుకు బలమైన నిదర్శనమని అన్నారు. పబ్లిక్ డొమైన్‌లో అందరూ వీటిని చూశారని,




ఇంతకంటే సాక్ష్యం ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు. జాతీయ భద్రతకు సంబంధించిన కీలక మెసేజ్‌లను విస్తృత వ్యాప్తిలోకి తీసుకువస్తూ సోషల్ మీడియా సత్తా చాటుకుంటోదన్నారు. సంప్రదాయ దౌత్యం కంటే వేగంగా సోషల్ మీడియా దూసుకెళ్తోందని ప్రశంసించారు. ఇండియన్ హైకమిషనర్ శిల్పక్ అంబులే మాట్లాడుతూ, ఇండియా-సింగపూర్ మధ్య 60 ఏళ్ళుగా బలమైన సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. పరస్పరం మరింత సహకరించేదుకు డిజిటల్ స్పేస్, స్కిల్లింగ్, హెత్, మారటైమ్, ఎయిర్ కనెక్టివిటీ, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి ఆరు కీలక రంగాలను గుర్తించామని చెప్పారు. జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఝూ సారథ్యంలో సింగపూర్‌లో పర్యటిస్తున్న ఎంపీ ప్రతినిధుల బృందంలో అపరాజిత సారంగి (బీజేపీ), టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ, బ్రిజ్ లాలా (బీజేపీ), జాన్ బ్రిట్రాస్ (సీపీఎం), ప్రదాన్ బారుహ్ (బీజేపీ), హేమాంగ్ జోషి (బీజేపీ), సల్మాన్ ఖుర్షీద్, మోహన్ కుమార్ ఉన్నారు.

## అశోకా వర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్
## తాత్కాలిక బెయిలు పొడిగింపు




**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్ పై సోషల్ మీడియా పోస్టులో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన అశోకా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ అలీ ఖాన్ మహమూద్ తాత్కాలిక బెయిలును సుప్రీంకోర్టు బుధవారంనాడు పొడిగించింది. సిట్ తన దర్యాప్తు నివేదికను సమర్పించాలని ఈ అశంపై విచారణ సందర్భంగా బెంచ్ ఆదేశించింది. ప్రొఫెసర్ అలీఖాన్ భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రసంగంపై ఎలాంటి ఆంక్షలు లేవని, అయితే కేసు నమోదైనందున ఇందుకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఎలాంటి పోస్టులు చేయరాదని స్పష్టం చేసింది. జాతీయ మానవ హక్కుల సంఘానికి కూడా కేసు గురించి చెప్పాలని హర్యానా పోలీసులను సుప్రీంకోర్టు సూచించింది. కాగా, ప్రొఫెసర్ అలీఖాన్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు కావడంతో ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్‌ను హర్యానా డీజీపీ శత్రుజిత్ కపూర్ గత వారంలో ఏర్పాటు చేశారు. అలీఖాన్‌కు సుప్రీంకోర్టు తాత్కాలిక బెయిల్ మంజూరు చేయడంతో ఆయన గత గురువారంనాడు జ్యుడిషియల్ కస్టడీ నుంచి విడుదలయ్యారు. దీనికి ముందు, ఆపరేషన్ సిందూర్‌పై సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి మే 18న హర్యానా పోలీసులు అలీఖాన్‌ను అరెస్టు చేశారు. మే 17, 18 తేదీల్లో రాయ్ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులపై సిట్ దర్యాప్తు జరుపుతోంది. వచ్చే విచారణ తేదీనాటికి దర్యాప్తు నివేదికను సిట్ సమర్పించాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.

# ఆపరేషన్ సిందూర్.. ఈ రాష్ట్రాల్లో మాక్ డ్రిల్

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదులకు, వారికి సాయం చేస్తున్న పాకిస్తాన్‌కు సరైన విధంగా బుద్ధి చెప్పడానికి భారత ప్రభుత్వం సిద్ధమైంది. భారత ప్రజలకు యుద్ధం జరగొచ్చంటూ హింట్ ఇచ్చేసింది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించింది. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదుల ఏరివేత మొదలెట్టింది. మే 7వ తేదీన పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై ఎయిర్‌ఫోర్స్ దాడులు చేసింది. దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు చనిపోయారు. ఉగ్రవాదుల్ని చంపటంతో పాకిస్తాన్ తట్టుకోలేకపోయింది. యుద్ధానికి కాలు దువ్వింది. 3 రోజుల పాటు యుద్ధం జరిగింది. రెండు దేశాల మధ్య జరిగిన ఈ యుద్ధంలో పాక్ దారుణంగా దెబ్బతింది. చివరకు కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆగినా.. రెండు దేశాల మధ్య పరిస్థితులు మాత్రం నివురుగప్పిన నిప్పులాగే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే మాక్ డ్రిల్స్ మళ్లీ మొదలవ్వనున్నాయి. గురువారం పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, జమ్మూకాశ్మీర్‌లలో అధికారులు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. హర్యానా ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాప్తంగా 'ఆపరేషన్ షీల్డ్' పేరిట మాక్ డ్రిల్స్ నిర్వహించనుంది. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి మాక్ డ్రిల్ మొదలవుతుంది. మొత్తం 22 జిల్లాల్లో అధికారులు మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితులకు సిద్ధంగా ఉండటం కోసం ఈ మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. హర్యానాలోని కీలక ప్రాంతాల్లో రాత్రి 8 గంటల సమయంలో 15 నిమిషాల పాటు బ్లాక్ అవుట్ ఉండనుంది. విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో నిలిచిపోనుంది. అయితే, హాస్పిటల్స్, ఫైర్ స్టేషన్స్, పోలీస్ స్టేషన్స్‌కు ఇందులో మినహాయింపు ఉంది.

## మణిపూర్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్‌ను కలిసిన ఎన్డీయే ఎమ్మెల్యేలు



ఇంఫాల్: మణిపూర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు మొదలైంది. ఎన్.బీరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి గత ఫిబ్రవరి 13న రాజీనామా చేయడంతో అక్కడ రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చింది. అప్పట్నించి శాసనసభ సుప్తచేతనావస్థలోఉంది. ఈ నేపథ్యంలో ఎనిమిది మంది బీజేపీ ఎమ్మెల్యేలతో సహా 10 మందికి పైగా ఎమ్మెల్యేలు బుధవారంనాడు రాజ్‌భవన్ చేరుకుని గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిసారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు తమ సన్నద్ధత తెలియజేశారు. దీనిపై ఇండిపెండెంట్ ఎమ్మెల్యే సపమ్ నిషికాంత సింగ్ మీడియాతో మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడాలని మెజారిటీ ప్రజలు కోరుతున్నారని, ఆ కారణంగానే తాము గవర్నర్‌ను కలిసామని చెప్పారు. గవర్నర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. త్వరలోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని తాము ఆశిస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన పేపరును గవర్నర్‌కు అందజేశామని, మణిపూర్‌లోని ఎన్డీయే ఎమ్మెల్యేలంతా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని వివరించారు. ప్రజా మద్దతును కూడా తాము కోరుతున్నా మన్నారు. 22 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారని, 10 మంది ఎమ్మెల్యేలు గవర్నర్‌ను కలిసారని తెలిపారు.

# ఖరీఫ్ సాగు సమస్యలు తీరేనా



**హైద్రాబాద్ :** 'వానాకాలం పంటల సాగుకు సన్నద్ధం కావాలని... అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసే కంపెనీలు, నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని...' ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి వ్యవసాయశాఖ అధికార్లతో ఇటీవలే సచివాలయంలో జరిపిన సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ...ఇప్పటికే అన్ని జిల్లాలకు సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని... ఈ సీజన్‌లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్‌లో ఉన్నాయని, సీఎంకు అధికారులు వివరించారు. కానీ, ఆచరణలో ప్రతి సంవత్సరం జరుగుతున్నది మరో విధంగా ఉంటున్నది. ఈ సంవత్సరం కూడా దానికి భిన్నంగా ఉండబోదని భావించాల్సి వస్తున్నది. మొత్తం విత్తన అవసరాల్లో ప్రభుత్వ విత్తన సరఫరా 20శాతం మాత్రమే. అలాగే ఎరువుల కొరత కూడా ఉంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని సాధారణం కంటే ముందే తాకాయి. తెలంగాణలో కూడా రుతుపవనాలు వ్యాపించాయి. ఫలితంగా రాష్ట్రంలో తొలకరి జల్లులు పడుతున్నాయి. దీంతో రైతాంగానికి ఆశ కలుగుతోంది. గత ఏడాది అకాల వర్షాలు, నాసిరకం, కల్తీ విత్తనాలు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవటం వంటి సమస్యలన్నీ రైతులను నష్టపరిచాయి. దీంతో రైతు ఆత్మహత్యలు కొనసాగాయి. ఇది బాధాకరమైన విషయం. అయినా సాగునే నమ్ముకొన్న రైతాంగం బాధల్ని దిగమింగుకొని మళ్ళీ ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు సిద్ధపడ్డారు. 'తమది రైతు ప్రభుత్వమ'ని చెప్పుకొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్ సాగుకు అన్ని విధాలా తోడ్పడాలి. రాష్ట్రంలో ఈ సంవత్సరం కోటి 34 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు ఖరీఫ్‌లో సాగు కానున్నాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో వరి 66.80 లక్షల ఎకరాల్లో, పత్తి 50 లక్షల ఎకరాల్లో... అలాగే మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న, సోయాబీన్, మినుములు, కంది, ఇతర ఉద్యానవన పంటలు వేయనున్నారు. ఇందుకు వరి విత్తనాలు 16.70 లక్షల క్వింటాళ్ళు, 90 లక్షల పత్తి ప్యాకెట్లు, క్వింటాళ్ల కొద్దీ సోయాచిక్కుడు విత్తనాలు అవసరం అవుతాయి. అయితే విత్తనాలు అందుబాటులో ఉంచామని ప్రభుత్వం ప్రకటిస్తున్నా, విత్తనాల లోటును ఆసరా చేసుకొన్న వ్యాపారులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. ప్రభుత్వం కఠిన చర్యల పేరుతో విత్తన కంపెనీలపై కాకుండా, అమ్మేవారిలో కొందరిపై చర్యలు చేపట్టి, చేతులు దులుపుకుంటున్నది. ఇది నకిలీ విత్తన సమస్యకు పరిష్కారం కాదు. ఈ సందర్భంగా జన్యు శాస్త్రవేత్త సుమన్ సహాయ్ చెప్పిన మాటలు గమనార్హం. "విత్తనాలపై ప్రైవేట్, కార్పొరేట్ బహుళజాతి సంస్థల గుత్తాధిపత్యం భారత్‌లో వ్యవసాయ రంగానికి పెనుముప్పుగా మారింది. అన్నదాతలకు నష్టాలను మిగల్చటంతో పాటు నేల సాంద్రత దెబ్బతినటంతో సహా అనేక దుష్పరిణామాలకు కారణమవుతోంది. హరిత విప్లవ సమయంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో విత్తనాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేశారు. మొదట్లో అవి విత్తనాలను ఉత్పత్తి చేయించి రైతులకు పంపిణీ చేయించేవి. క్రమేపీ వాటిని నిర్వీర్యం చేశారు. ఇప్పుడు కార్పొరేట్, బహుళజాతి సంస్థల రాజ్యం నడుస్తోంది." "సాగు విస్తీర్ణం లక్ష్యాలను ప్రైవేట్ రంగం తమకు అనుకూలంగా మార్చుకొంటోంది. రైతులను మోసం చేస్తోంది. కొనుగోలు చేసే రైతులకు రశీదులు ఇవ్వడం లేదు. విత్తన నాణ్యతను ముందుగా గుర్తించే వ్యవస్థ లేదు. పంటలు వేసి నష్టపోయిన తరువాతే లోపాలు బయటపడుతున్నాయి. మోసపూరిత సంస్థలపై చర్యల్లేవు. రైతులకు నష్టపరిహారం కూడా ఇచ్చే పరిస్థితి లేదు." ఈ పరిస్థితులన్నీ మారాలి. వాస్తవానికి ఖరీఫ్ సాగుకు విత్తనాలు, ఎరువులతో పాటు, రుణాలు, వ్యవసాయ పరికరాలు, పురుగు మందులూ అవసరమే. అవి కౌలు రైతులతో సహా పేద, మధ్యతరగతి రైతాంగానికి సగం సబ్సిడీతో సకాలంలో ప్రభుత్వమే అందించాలి. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సరఫరా చేయాలి. అన్ని పంటలకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర చట్టబద్ధంగా కల్పించి అమలు చేయాలి. ఇందుకు కేంద్ర, రాష్ట్ర పాలకులు తగిన ప్రణాళికలు రూపొందించి కృషి చేయాలి. అప్పుడే ఖరీఫ్ సాగుతో సంతృప్తికరమైన ఫలితాలు వస్తాయి.

# యుద్ధలాభం ఆయుధ వ్యాపారులకే



పహల్గామ్ ఉగ్ర దాడి తరువాత సంభవించిన పరిణామాలు విస్తృత చర్చకు దారితీశాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కూడా స్వాధీనం చేసుకోడమే తమ ధ్యేయమన్న బీజేపీ నాయకుల సారథ్యంలో భారత్ వెనక్కి తగ్గిందనే ప్రచారం సాగింది. దీనిని తుడిచిపెట్టడానికి ఆపరేషన్ సిందూర్ విజయాన్ని చాటుతూ దేశమంతా ఊరేగింపులు జరిగాయి. వాస్తవంలో పూర్తిస్థాయి యుద్ధం దరిదాపులకు వెళ్లిన భారత, పాకిస్థాన్‌లు ఉన్నపళంగా ఘర్షణలను విరమించుకున్నాయి. ఇది సిమ్లా ఒప్పందం మేరకు రెండు దేశాల మధ్య చర్చల ద్వారానే జరిగిందని తాజాగా ప్రకటించుకున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చొరవతోనే యుద్ధం ఆగిందన్న సమాచారం మెరుపు వేగంతో వ్యాపించింది. అప్పుడు దానిని రెండు దేశాల పాలకులూ తక్షణమే ఖండించలేదు. యుద్ధమే జరిగితే సంభవించబోయే ఘోర పరిణామాల గురించి వివరించనక్కరలేదు. అటువంటి భయానక స్థితిని తొలగించినందుకు, భారత పాకిస్థాన్ పాలకులను ఇందుకు ఒప్పించినందుకు అమెరికా అధ్యక్షుడిని అభినందించడంలో తప్పు లేదు. అయితే ఇంతటితో యుద్ధ భాష ఆగకపోడమే ఆందోళనకరం. పరస్పరం పిప్పి, పిండి చేసుకోవాలన్న 'మీసాల' మెలివేత కొనసాగుతూనే ఉంది. ఇది రెండు దేశాల పాలకులు తమ ప్రజల్లో పొరుగు దేశం పట్ల ద్వేషాన్ని మరింతగా పెంచి రాజకీయంగా లాభపడడానికి పాటిస్తున్న వ్యూహమే. దీనివల్లనే శాశ్వత చర్చలకు ఆటంకం కలుగుతున్నది. ఇక్కడే మరొక బాధాకర పరిణామం%–%1971లో బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన యుద్ధంలో అమెరికాను సైతం ధిక్కరించిన ఇందిరాగాంధీతో మోదీని పోల్చుతున్నారు. తూర్పు, పశ్చిమ పాకిస్థాన్ల మధ్య తలెత్తిన ఆ యుద్ధం వల్ల లక్షలాదిమంది తూర్పు పాకిస్థానీయులు మన దేశంలోకి పారిపోయి రాడంతో ఇందిరాగాంధీ భారత దళాలతో ముక్తిబాహినిని సృష్టించి బంగ్లాదేశ్ అవతరణకు తోడ్పడ్డారు. అయితే ఆ యుద్ధం వల్ల సంభవించిన మానవ శోకం చెప్పనలవి కానిది. మోదీ పాకిస్థాన్‌ను ఆ విధంగా ఓడించ లేకపోయారని అనడం యుద్ధ పిపాసనే సూచిస్తున్నది. ఇది తమ ఓటు బలాన్ని తగ్గిస్తుందని, చేరువలో ఉన్న బిహార్ ఎన్నికల్లో దెబ్బ తింటామని బీజేపీ భయపడుతున్నది. అంతేగాని పూర్తి స్థాయి యుద్ధానికి వెళ్లకుండా నిగ్రహం పాటించినందుకు సంతోషించడం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మోదీ పాకిస్థాన్ పీచమణిచారన్న అభిప్రాయాన్నీ బలంగా నాటుతున్నారు. పాకిస్థాన్‌ను మోకాళ్ళ మీదకు తెచ్చామని ఆయన కూడా ప్రకటించారు. ఈ అవకాశం, ఈ స్వేచ్ఛ తమకు ఇచ్చినందుకు భారత దళాలు ప్రధాని మోదీకి మొక్కుతున్నాయి అనేవారూ బయలుదేరారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఇంతవరకూ జరిగిన నాలుగు యుద్ధాల్లో అసంఖ్యాకంగా సైనికులు మరణించారు. ఆయుధాలకోసం రెండు దేశాలు విశేషంగా డబ్బు తగలబెట్టాయి. భారత ఉపఖండంలో రాజకీయం ఇప్పటికీ మతోన్మాదం ప్రాతిపదికనే కొనసాగుతున్న మాట కాదనలేని సత్యం. కశ్మీర్ పరిణామాలకూ అదే ఇంధనమవుతున్నది. హిందూత్వ రాజకీయాల మత కోణం దేశ ప్రజల మధ్య సృష్టిస్తున్న విభజన గురించి వివరించనక్కరలేదు. మతపరంగానో, సరిహద్దు వివాదం పరంగానో యుద్ధం తలెత్తితే అవతలి దేశాన్ని చీల్చి చెండాడాలని, దాన్ని నామరూపాలు లేకుండా చేసేయాలని పళ్ళు పటపటా కొరకడాన్ని అటూ ఇటూ గల ప్రజలకు అలవాటు చేశారు. భారత సైనిక దళాల మాజీ అధిపతి జనరల్ మనోజ్ ముకుంద్ నరవానే యుద్ధాన్ని గురించి కొద్ది రోజుల క్రితమే మంచి మాటలు చెప్పారు. యుద్ధాలు బాలీవుడ్ సినిమాలు కావన్నారు, యుద్ధాల్లో ఎంతమంది చనిపోతారో, మరెంతమంది వికలాంగులై జీవితాంతం ఎడతెగని వ్యథను అనుభవిస్తారో గుర్తు చేశారు. కురుక్షేత్రం లాంటి యుద్ధ గాథలు సినిమాల్లో, నాటకాల్లో చూడ్డానికే బాగుంటాయి. ఒకరినొకరు నరుక్కోడం, శత్రువు రొమ్ము చీల్చి రుధిరమ్ము తాగడం వాస్తవంలో ఎంతమాత్రం కోరదగినవి కావు. ఇప్పుడు సరిహద్దుల రక్షణలో కన్నార్పకుండా కాపలా కాస్తున్నవారిలో, యుద్ధాల్లో ప్రాణాలు విడుస్తున్నవారిలో అత్యధికులు పేద బహుజనులే. ఉపాధి కరువై పొట్ట కూటి కోసం సైన్యంలో చేరుతున్నవారే ఎక్కువమంది. పహల్గాం ఉగ్ర దాడి బహు హేయమైనది. ఈ ఉన్మాదులు భారత, పాకిస్థాన్‌లు చేరువ కాకుండా అన్ని తంత్రాలను ప్రయోగిస్తున్నారు. రెండు దేశాల మధ్య మతపరమైన దూరాన్ని పెంచి దాన్ని అధిగమించడానికి వీలు లేని స్థాయికి తీసుకువెడుతున్నారు. భారత వ్యతిరేక ఉగ్రశక్తులకు పాకిస్థాన్ సైన్యం అండదండలు లభిస్తున్నాయి. అది పాక్ ప్రేరిత ఉగ్రవాదమే. అయితే ఈ విషయాన్ని మనం నమ్ముతున్నంతగా మిగతా ప్రపంచం నమ్మడం లేదు. మిగతా దేశాలు భారత్, పాకిస్థాన్లను ఒకేలా చూస్తున్నాయి. ఈ విషయాన్ని భారత పాలకులు తెలుసుకోవాలి. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌ను భారత్ గట్టి దెబ్బే తీసింది. అంతటితో ఆగకుండా పాకిస్థాన్ నిజస్వరూపాన్ని తెలియజేయడానికి దేశ దేశాలకు పార్లమెంటు సభ్యుల బృందాలను పంపించడం బాగుంది. అయితే అది కూడా రాజకీయ విభేదాలకు దారి తీయడం బాధాకరం. పాకిస్థాన్‌పై బలంగా విరుచుకుపడ్డాం గాని పహల్గాం దాడి ముష్కరులను కనుక్కోడంలో జాప్యం జరుగుతున్నది. వారెవరో స్పష్టంగా తెలిస్తే బాగుంటుంది. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలని భావిస్తున్న దేశాల ప్రజలు యుద్ధోన్మాదంతో వూగిపోడం సరైనది కానే కాదు. ఇది రక్షణ ఖర్చును ఆకాశానికి చేర్చి ప్రజలను కనీస విద్య, వైద్యం కూడా దొరకని దారిద్ర్యంలో కూరుకుపోయేలా చేస్తుంది. వాస్తవానికి టెర్రరిజం సమస్య చాలా లోతైనది. ప్రపంచ పాలకులు ముఖ్యంగా అమెరికా ఇజ్రాయెల్ వంటి దేశాలు చిత్తశుద్ధితో ఆలోచిస్తే వాటి అసలైన మూలాలు కనిపిస్తాయి. భారత పాకిస్థాన్‌లకూ ఇదే వర్తిస్తుంది. టెర్రరిజం గాని, వామపక్ష ఉగ్రవాదం గాని ఊరకే ఆకాశం నుంచి ఊడిపడేవి కావు. మెజారిటీ, మైనారిటీలు హాయిగా శాంతియుత సహజీవనం చేస్తున్న చోట సెక్యులరిజం వర్ధిల్లుతున్న దేశంలో మతపరమైన మెజారిటీని మైనారిటీల మీదికి రెచ్చగొట్టడం ప్రజాస్వామ్యమనిపించుకోదు. పాక్‌కు జీలం నది నీటిని ఆపడం గాని, ఘర్షణలకు కారణమయ్యారని భావించి వారి ఇళ్లు కూల్చి తల మీద కప్పు లేకుండా చేయడం గాని మానవీయమైన పనులు కావు. కక్ష కక్షనే ఇస్తుంది. ఉగ్రవాదానికి అది కూడా దారి తీస్తుంది. మన దేశంలో అధిక సంఖ్యాకుల మతస్వామ్యం వంటిదే రాజ్యమేలుతున్నది. వక్ఫ్ బిల్లులో మోదీ ప్రభుత్వం తేదలిచిన మార్పులను సెక్యులర్ రాజ్యాంగ రక్షకురాలైన సుప్రీంకోర్టు తీవ్రంగా ప్రశ్నించడమే ఇందుకు నిదర్శనం. ఉగ్రవాదం క్రూరమృగం కంటే ప్రమాదకరమైనది. దాని నిజమైన మూలాలు తెలుసుకొని వాటిని నిర్మూలించినంతవరకూ పేట్రేగుతూనే ఉంటుంది.

# ప్రభుత్వోద్యోగులు జవాబుదారీగా ఉండాలి



పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, చట్టాలు నిర్వీర్యం చేయకుండా నిరోధించడానికి ఆటంకం కలిగిస్తున్న 'సద్దుద్దేశ్య చర్యలకు రక్షణ' పేరుతో అవినీతి నిరోధక చట్టం, నేర విచారణ చట్టం తదితర చట్టాలలో ఉన్న నిబంధనలను రద్దు చేయాల్సిన అవసరం ఉంది. పాత–కొత్త భూ సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం నిత్యం బాధితులు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులను ఆశ్రయిస్తున్నారు. వీరు ఆ అర్జీలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిన సమస్యల కోసం కొద్ది సంఖ్యలో ప్రజలు వీరి వద్దకు రావాలి. దానికి విరుద్ధంగా చిన్న సమస్యల నుంచి పరువు–మర్యాదలు, జీవన్మరణ సమస్యల దాకా వీరి వద్దకు వచ్చి మొరపెట్టుకుం టున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి చిన్న పనికీ రాజకీయ జోక్యం, పని భారం, వ్యక్తిగత ప్రయోజనాలు ప్రభావం చూపిస్తున్నాయి. వాస్తవానికి పబ్లిక్ సర్వెంట్లలో అధిక శాతం సేవాభావంతోనే విధులు నిర్వహిస్తున్నారు. కాని దారితప్పిన కొంతమందితో ప్రభుత్వ సేవకుల పరువుప్రతిష్ఠలు దిగజారుతున్నాయి. పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమ సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కరించడం లేదని ప్రజలు వాపోతున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యోగులు ప్రజల్ని వేధిస్తున్నారు. పబ్లిక్ సర్వెంట్లకి 'రక్షణ' పేరుతో ఉన్న నిబంధనలు వారికి కవచాలుగా ఉన్నాయి. ఒక ఉద్యోగి నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో తన విధి నిర్వహిస్తే అందుకు తగిన ఆధారాలు ఉంటాయి. చేయని నేరాలను అంటకట్టి తప్పుడు కేసులు పెట్టే బాపతు సామాన్య ప్రజానీకంలో నూటికి ఒక్కరు ఉంటారు. ఆ సందర్భంలో అన్ని రుజువులు పబ్లిక్ సర్వెంట్లకు అందుబాటులో ఉంటాయి. కాబట్టి నిరూపించుకుని, బయటపడడం సులువు. ప్రభుత్వోద్యోగి అధికార దుర్వినియోగాన్ని లేదా చట్టం నిర్వీర్యం చేయడాన్ని నిరూపించాలంటే సామాన్య ప్రజానీకానికి చాలా కష్టమైన పని. అందువల్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు తమ వద్దకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారం చేయడంతో పాటు అసలు తమ వద్దకు సమస్య వచ్చేదాకా పరిష్కారం చేయకపోవడానికి కారణాలు ఏమిటో అధికారుల నుంచి సంజాయిషీ కోరాలి. అందులో నిర్లక్ష్యం లేదా కారణాలు సరిగా లేకపోతే వారిపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమిస్తే, భవిష్యత్తులో ఈ తప్పిదాలు పునరావృతం కావు.

## పాకిస్థాన్‌ను ముంచిన మతమౌఢ్యం

మతాన్ని కేంద్రంగా చేసుకుని పరిపాలిస్తే ఒక దేశం ఏ విధంగా వెనుకబడిపోతుందనేది పాకిస్థాన్‌ను పరిశీలిస్తే అవగతమవుతుంది. మత ప్రాతిపదికన ఏర్పడిన దేశమది. తొలి నుంచీ అనుసరించిన మత ప్రేరిత విధానాల వల్ల పాకిస్థాన్ అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. ఇటీవల ఖతర్ పర్యటన నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళిన పాకిస్థాన్ ప్రధాని షహేబాజ్ షరీఫ్ 'తాము 75 ఏళ్ళుగా బిక్షాటన చేస్తున్నట్లు' వాపోయారు! 1947లో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించినప్పుడు పాకిస్థాన్‌కు వ్యవసాయమే ప్రధాన ఆదాయవనరు. పాకిస్థాన్ భౌగోళికంగా భారత్ కంటే చిన్న దేశమే అయినప్పటికీ సమృద్ధ జలవనరులు, సారవంతమైన సాగు భూములకు నెలవైన పంజాబ్ కారణాన పాక్ ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉండేవి. అవిభక్త భారత్ విభజన నాటికి ఉన్న 921 ప్రధాన పరిశ్రమలలో కేవలం 34 మాత్రమే పాక్‌కు దక్కాయి. అవి కూడా ప్రధానంగా బెంగాల్‌లోని జనపనార పరిశ్రమలు మాత్రమే. 1950లో పాకిస్థాన్ తలసరి ఆదాయం 1268 డాలర్లు. ఇది అప్పట్లో భారత్ తలసరి ఆదాయం కంటే దాదాపు రెండు రెట్లు అధికం. అయితే కశ్మీర్‌ను స్వాయత్తం చేసుకోవడమే పాక్ జాతీయ రాజకీయాల ప్రధాన లక్ష్యమయింది. ఆ లక్ష్య సాధనకై భారత్‌కు వ్యతిరేకంగా యుద్ధాలకు తెగబడింది. ఈ యుద్ధాలు, రాజకీయాల వల్ల పౌర, సైనిక పాలకులు పలు విధాల ప్రయోజనాలు పొందారు. అయితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. దేశాన్ని అత్యధిక కాలం ఏలిన సైనికాధికారులు ఇస్లామిక్ భావజాలంతో కశ్మీర్‌ను బూచిగా చూపి పంజాబీలు, సింధీలు, బలూచీలు, పఠాన్లు, మహాజీర్లుగా విడిపోయిన దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టారు. అయితే దానితో పాటు దేశ బడ్జెట్ కేటాయింపుల్లో సింహభాగాన్ని రక్షణ శాఖకు దక్కించుకోవడంలో సఫలీకృతులయ్యారు. సోవియట్ యూనియన్, అమెరికా మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలో పొరుగున ఉన్న అఫ్ఘానిస్థాన్ ఒక పావుగా మారింది. పాక్ సైన్యంలో స్వతహాగా అత్యధికులుగా ఉన్న పఠాన్ల అంశం, అఫ్ఘాన్ లోని పరిణామాలు సహజంగా ఇస్లామాబాద్‌కు అంతర్జాతీయంగా ఒక సముచిత పాత్రను కల్పించాయి. సోవియట్ ఎర్రసేనలను దెబ్బతీయడానికి అమెరికా జిహాద్‌ను ప్రోత్సహించి పాకిస్థాన్‌కు అన్ని రకాలుగా అండగా నిలిచింది. జనరల్ జియా ఉల్ హఖ్ హయాంలో ఈ జిహాద్ ఉగ్రవాదం పరాకాష్ఠకు చేరుకుంది. అమెరికా మద్దతుతో ఇస్లామాబాద్ పాలకులు ఆడింది ఆట పాడింది పాట అయింది. ఇదే సమయంలో పాక్ పాలకులు తాము అనుసరిస్తున్న మత ప్రేరిత భావజాలానికే మరింతగా నిబద్ధమయ్యారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత జిహాద్ నుంచి అమెరికా వైదొలిగినా ఆ భావజాలం మాత్రం అదే విధంగా పాక్ రాజకీయాలు, సమాజంలోనూ దృఢంగా ఉండిపోయింది.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలంగాణ
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం 15-5-2025





## బాబోయ్ స్విమ్మింగ్ పూల్‌లో

# అనసూయ రచ్చ..

అందాల ముద్దుగుమ్మ అనసూయ నిత్యం వార్తలలో నిలుస్తుంటుంది. ఈ అమ్మడు ఏం చేసిన అది వార్తనే. ఈ మధ్య అనసూయ కొత్తింటి గృహప్రవేశం చేసింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన విలాసవంతమైన ఇంటిలో అడుగుపెట్టింది. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ తర్వాత వెంటనే కుమారుడి ఉపనయనం వేడుక కూడా జరిపింది. అందుకు సంబంధించిన ఫొటోలని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక ఈ వేడుకలు పూర్తైన వెంటనే ఫ్యామిలీతో కలిసి శ్రీలంకలో వాలింది. సమ్మర్ వెకేషన్‌లో భాగంగా శ్రీలంకకి వెళ్లిన అనసూయ..అక్కడ తమ ఎంజాయ్‌మెంట్‌కి సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా ద్వారా షేర్ చేస్తుంది. తాజాగా అనసూయ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలను షేర్ చేసింది. ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కు వెళ్లిన ఫొటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసింది అనసూయ. ఈ క్రమంలో అనసూయ అభిమానులకు బికినీ ట్రీట్ ఇచ్చింది. తన ఇద్దరు కుమారులు, భర్తతో ఆహ్లాదంగా గడుపుతూ స్విమ్మింగ్ పూల్‌లో ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు, వీడియోలు షేర్ చేసింది. గతంలో కూడా అనసూయ పలు సందర్భాలలో బికినీ ఫొటోలు షేర్ చేసి ఫ్యాన్స్ కి మాంచి కిక్ ఇచ్చింది. మరోవైపు స్విమ్మింగ్ పూల్ లో అనసూయ తన భర్తతో రొమాంటిక్ గా కనిపించింది. ఇక అనసూయ మరి కొద్ది రోజుల పాటు శ్రీలంకలోనే ఉండనుండగా, ఇంకెన్ని ట్రీట్స్ ఇస్తుందో అని ఫ్యాన్స్ ముచ్చటించుకుంటున్నారు. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలు పెట్టిన అనసూయ..ఆ తర్వాత యాంకర్‌గా అలరించింది. ఇక నటిగాను అదరగొడుతుంది. ఈ బ్యూటీ. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించి నటిగా తనకు ఎదురులేదనిపించింది. రంగస్థలం సినిమా తర్వాత అనసూయ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ ఆర్టిస్ట్‌గా మారిపోయింది.. హీరోయిన్లతో సమానంగా అనసూయ క్రేజ్ ఉందంటే.. ఆమె ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక సోషల్ మీడియాలో చెక్కుచెదరని అభిమానాన్ని సొంతం చేసుకొని మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్స్ సంపాదించుకుంటుంది ఈ ముద్దుగుమ్మ.

## ముంబైలో హల్చల్ చేస్తున్న పవన్ కళ్యాణ్



కొన్నాళ్లుగా రాజకీయాలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు తను కమిటైన సినిమాలు పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేసిన పవర్ స్టార్ ప్రస్తుతం ఓజీ సినిమా కంప్లీట్ చేసే పనిలో పడ్డాడు. ఈ సినిమాని సుజీత్ తెరకెక్కిస్తుండగా, మూవీని సెప్టెంబర్ 25న విడుదల చేయాలనే ప్లాన్‌లో ఉన్నారు మేకర్స్. వీలైనంత త్వరగా మూవీ కంప్లీట్ చేయాలని భావిస్తున్న నేపథ్యంలో జెట్ స్పీడ్ లో షూటింగ్ నిర్వహిస్తున్నారు మేకర్స్. రీసెంట్ గా పవన్.. ముంబయిలో కనిపించారు. అక్కడే ప్రస్తుతం షూటింగ్ జరుగుతున్నట్టు తెలుస్తుండగా, పవన్ షూటింగ్ లో పాల్గొన్న విజువల్స్ కొన్ని సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. ముంబై వీధుల్లో పవన్ కల్యాణ్ బెల్ బాటమ్ ప్యాంట్ ధరించి గ్యాంగ్‌స్టర్ గెటప్‌లో కనిపిస్తూ, అక్కడ షూటింగ్‌లో పాల్గొంటున్నాడు. పవన్ లుక్ చూసి ఫ్యాన్స్ పిచ్చెక్కిపోతున్నారు. ఆయనకి సంబంధించిన ఫొటోలు, వీడియోలని సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తున్నారు. అయితే వీడియోలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్ స్టర్ గెటప్ లో కనిపిస్తున్నారు. సెక్యూరిటీ మధ్య నడుచుకుంటూ వచ్చి పవన్.. కారు ఎక్కుతుండగా.. ఆయనను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చినట్లు కనిపిస్తున్నారు. ముంబైలో పవర్ స్టార్ క్రేజ్ చూసి సంబరపడిపోతున్నారు. పవన్ కళ్యాణ్‌ది పాన్ ఇండియా రేంజ్ అని అంటున్నారు. ఓజీ సినిమా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుండగా, ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మీ విలన్ గా కనిపించనున్నారు. అర్జున్ దాస్, శ్రియా రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.. డీవీవీ ఎంటర్టైన్మెంట్ పై దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.

## తేజ సజ్జా, మంచు మనోజ్ 'మిరాయ్' టీజర్ వచ్చేసింది



'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న యువ నటుడు తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మిరాయ్ మంచు మనోజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా, మైథాలాజికల్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్-అడ్వెంచర్‌గా రాబోతుంది. తాజాగా ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే.. మౌర్య చక్రవర్తి అశోకుడికి సంబంధించిన రహస్యాలు, తొమ్మిది రహస్య గ్రంథాలు, ఒక శక్తివంతమైన ఆయుధం 'మిరాయ్' చుట్టూ ఈ కథ అల్లుకుని ఉంది. మానవజాతిని నాశనం చేయాలని చూస్తున్న ఒక చీకటి శక్తిని అడ్డుకోవడానికి తేజ సజ్జా పోరాడుతుంటాడు. ఈ చీకటి శక్తికి అధిపతిగా మంచు మనోజ్ 'ది బ్లాక్ స్వార్డ్' గా భయంకరమైన విలన్ పాత్రలో నటిస్తున్నారు. టీజర్‌లో మనోజ్ పవర్ఫుల్ లుక్, యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచాయి. విజువల్ ఎఫెక్ట్స్, యాక్షన్ సన్నివేశాలు, భారీ విజువల్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. తేజ సజ్జా అమాయకుడిగా కనిపించి, ఆ తర్వాత సూపర్ యోధుడిగా మారే పరిణామక్రమం, రైలుపై యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తున్నాయి. రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రియా సరన్, జయరామ్, జగపతి బాబు వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో కనిపించ నున్నారు. 'మిరాయ్' సినిమా సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2% మరియు 3%ణ% ఫార్మాట్లలో విడుదల కానుంది. 'హనుమాన్' తర్వాత తేజ సజ్జా నుండి వస్తున్న ఈ మరో సూపర్ హీరో చిత్రం ప్రేక్షకులను ఎంతగా అలరిస్తుందో చూడాలి.



## మనసు చెప్పిందే వింటాను : దీపికా పదుకొణె

అగ్ర కథానాయిక దీపికా పదుకొణె దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మధ్య కోల్డ్‌వార్ జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రభాస్‌తో సందీప్‌రెడ్డి వంగా తీయబోతున్న 'స్పిరిట్' చిత్రంలో కథానాయిగా దీపికను ముందుగా అనుకున్నారు. అయితే, అనూహ్యంగా ఆమెను తొలగించారు. ఆ తర్వాత తన సినిమాను లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ సందీప్ రెడ్డి వంగా పెట్టిన ఓ పోస్ట్ చర్చకు దారి తీస్తోంది. ఈ పోస్ట్ దీపికను ఉద్దేశించే అంటూ నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. ఈ వివాదం వేళ దీపికా పదుకొణె తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న దీపిక.. జీవితంలో ఎదురయ్యే కష్టాలను అధిగమిస్తూ తన నిర్ణయాలకు కట్టుబడి ఉండటం, దృఢంగా ముందుకు సాగడం గురించి మాట్లాడారు. 'జీవితంలో బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలంటే నిజాయితీ ముఖ్యం అని భావిస్తా. నేను దానికే ప్రాధాన్యం ఇస్తాను. కష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు నా మనసు చెప్పిందే వింటాను. తర్వాతే నిర్ణయాలు తీసుకుంటాను. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటాను' అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'స్పిరిట్'లో తొలుత దీపికా పదుకొణెను కథానాయికగా అనుకున్నారు. దర్శకుడు సందీప్‌రెడ్డి ఆమెకు సినిమా కథ మొత్తం చెప్పారట. అయితే షూటింగ్ టైమింగ్స్, రెమ్యునరేషన్ విషయాల్లో దీపికా చేసిన డిమాండ్స్ సందీప్‌రెడ్డికి కోపం తెప్పించాయట. తాను కేవలం 6 గంటలు మాత్రమే పనిచేస్తానని, 30కోట్ల పారితోషికంతో పాటు అదనంగా జీఎస్టీ చెల్లించాలని, తనతో పాటు 20 మంది సిబ్బంది జీతభత్యాలను నిర్మాతలే చెల్లించాలని, వారికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని దీపిక డిమాండ్ చేసినట్లు ప్రచారం జరుగుతున్నది. అందుకే ఆమెను సినిమా నుంచి తప్పించారని టాక్. ఈ నేపథ్యంలో సందీప్‌రెడ్డి చేసిన తాజా ట్వీట్ సంచలనంగా మారింది. పరోక్షంగా దీపికను ఉద్దేశించే ఆయన ఈ ట్వీట్ చేశారంటున్నారు. 'అధికారికంగా ఒప్పందం చేసుకోకపోయినా.. కథ ఎవరికీ చెప్పొద్దనే నియమాన్ని పాటించాలి. నీపై నమ్మకంతో కథ మొత్తం చెప్పాను. కానీ నువ్వు కథను రివీల్ చేసి నీ నిజస్వరూపం ఏమిటో బయటపెట్టుకున్నావు. ఒక సినిమా కోసం కొన్నేళ్లు కష్టపడాలి. అది నీకు తెలియదు. అర్థం కాదు కూడా. అయినా భయపడేది లేదు. నువ్వు కథ మొత్తం చెప్పినా నాకేమి ఫరక్ పడదు' అంటూ సందీప్‌రెడ్డి వంగా ఫైర్ అయ్యారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది.

Editer : Gunnala Anil Reddy,Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656